

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 5, జులై, 2023 16 పేజీలు


## మోడి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



16లో..

# వరి సాగులో యాంత్రీకరణ



ఖర్చు తక్కువ - ఆదాయం

కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది.

వెద వరి సాగును ఆచరణలో పెట్టేందుకు ప్రస్తుతం అందుబాటులో అనేక మోడల్ సీడ్‌డ్రిల్స్

నర్సంపేట, ప్రభాతవార్త : నేరుగా విత్తే వరి సాగులో కూలీల కొరత రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో రైతులకు సాగు కాస్తకష్టతరమౌతోంది. సమయానికి నారు మడులు సిద్ధం అవుతున్నప్పటికీ కూలీల కొరత కారణంగా నాట్లు అనుకున్న సమయానికి వేయట్లేదు. దీంతో పంట వెనక్కి జరిగి తీరా వర్షాల పాలవుతోంది. కాబట్టి, వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి సాగుచేయడం ఉత్తమం. వాతావరణ మార్పులు, రుతుపవనాల తాకిడి సరైన పంథాలో లేకపోవడం, కూలీల కొరత, అధిక కూలీ రేట్లు, పొలందమ్ముకు పెరుగుతున్న ట్రాక్టర్ల కిరాయి, ఇతర పెట్టుబడి ఖర్చులన్నింటికీఈ విధానంతో చెక్ పెట్టొచ్చు. అంతే కాదు, లాభదాయకంగా సాగుచేయవచ్చు. సంప్రదాయ వరిసాగు విధానంలో నారు పెంచటం, నాట్లువేయటం తప్పనిసరి. పొలంలో నాట్లు పడేటప్పటికే ఎకరాకు 8వేలకుపైనే ఖర్చవుతుంది. కానీ, వెదజల్లే విధానం ద్వారా యాజమానే వడ్లనువెద జల్లుతాడు. కాబట్టి, కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది. ఫలితంగా రూ.6వేల వరకు ఖర్చు తగ్గించుకోవచ్చు తక్కువ ఖర్చుతో

## ఎసిబి వలలో చిక్కిన అవినీతి తిమింగలం



16లో.. ఎసిబికి దొరికిన ఏఈఈ లలిత

## 2023-24వార్షిక ప్రణాళిక విడుదల



16లో.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య


ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలోని అర్హులందరికి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు.

## హంతకులను కాపాడే ప్రయత్నం మానుకోవాలి



16లో..

బచ్చన్నపేట, ప్రభాతవార్త : రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను హత్య చేయించిన పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు గట్టు మల్లేశంను కాపాడే







# వరి సాగులో యాంత్రీకరణ

మొదటి పేజీ తరువాయి

నాలుగు నెలల్లో కోతకు వచ్చే మెట్ట వరి సాగు చేపడితే రైతులకు ఆర్థికంగానే కాకుండాఅనేక ఇతర ప్రయోజనాలు కూడా నెరవేరుతాయని నిపుణులు చెబుతున్నారు. సేంద్రియ మెట్ట వరిసాగుపై సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల గుంజలురు గ్రామంలో ఇటీవల రైతులకు శిక్షణఇవ్వటంతో పాటు క్షేత్రస్థాయిలో సీడ్ డ్రిల్తో విత్తనం వేసి చూపించారు. సేంద్రియ మెట్ట వరి సాగు మేలుసాంప్రదాయ పద్ధతిలో దమ్ముచేసి నాట్లు వేసినీరు నిల్వగట్టడం వలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ ఏడాది వర్షాలు మూడువారాలు ఆలస్యం కావడంతో మెట్ట వరి సాగువైపు రైతులు దృష్టిసారు. వరిసాగు వలన అనేక లాభాలు ఉన్నాయి. అధికకూలీల ఖర్చు, భూగర్భజలాల వినియోగం ఎక్కువ కావటం, భూమి చౌడుబారడం, మిథైన్విషవాయువు విడుదలై వాతావరణం వేడెక్కడంవంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం మెట్ట వరి సాగు. బోర్ల కింద వరి సాగు చేసే రైతులకు మెట్టవరి సాగు అనువైనది. దీర్ఘకాలిక(180 రోజుల) పంట అయిన పత్తి సాగు నచ్చక కొందరురైతులు మెట్ట వరి సాగు చేపడుతున్నారు. స్వల్ప, మధ్యకాలిక (120–140 రోజులు)సన్నరకం వరి రకాలను మెట్ట పొలాల్లో ఆరుతడి పంటగా సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.? సాధారణ వరి సాగులో భూసారం దెబ్బతినటమే కాకుండా చౌడుబారుతుంది. చౌడు వల్లనీరు నిల్వ ఉండి, కలుపు సమస్య తీవ్రమవుతుంది. సాధారణ వరి సాగుతో పోల్చినప్పుడు నీటి వాడకాన్ని, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి మెట్ట వరి పద్ధతి ఉపకరిస్తుంది. సేంద్రియ పద్ధతులు పాటించి మెట్ట వరి సాగుచేస్తే మరింత ప్రయోజనం.? మెట్ట వరి సాగు వల్ల 60–70% కూలీల ఖర్చుతగ్గుతుంది. నారుమళ్లు పోయటం, నాట్లువేయటం ఉండదు కాబట్టి కూలీల అవసరం, ఖర్చు భారీగా తగ్గుతాయి. మహిళా రైతులు బురదలో నడుము వంచి చేయాల్సిన చాకిరీ తప్పుతుంది. వారి పాదాలు బురదలో నానాల్సిన అవసరం ఉండదు కాబట్టి ఆరోగ్యంగా ఉంటారు. పంట వేరు వ్యవస్థ పటిష్ఠంగా ఉంటుంది కాబట్టిపురుగులు, తెగుళ్ల బెడద తక్కువగా ఉంటుంది .నీటిలో నిల్వగట్టే పద్ధతిలో వేరు వ్యవస్థ బలహీనంగా ఉంటుంది కాబట్టి చీడపీడల బెడద కూడాఎక్కువ.? మెట్ట వరి సాగుకు నల్లరేగడి నేలలు అనువుకాదు. ఎర్ర నేలలు లేదా మధ్యస్థ నేలలు అనుకూలం. సేంద్రియ పద్ధతుల్లో సాగుకు దుక్కిలోఎకరానికి 4 క్వింటాళ్ల పశువుల ఎరువు వేసి, అజా? ట్రాక్టరుకు అనుసంధానం చేసిన సీడ్ డ్రిల్తో మెట్ట వరి విత్తుకోవాలిటోబాక్టర్తో విత్తన శుద్ధి చేసి, ఆ తడి ఆరినతర్వాత విత్తుకోవాలి. ఒగిఇ? మెట్ట పద్ధతిలో ట్రాక్టర్కు అనుసంధానం చేసినసీడ్ డ్రిల్ ద్వారా లేదా ఎద్దులతో గొర్రు ద్వారావరుసలుగా వారిని పాడి నేలలో విత్తుకోవాలి. వరుసల మధ్య అడుగు దూరం ఉంటుంది. 8వరుసలు విత్తే పెద్ద సీడ్ డ్రిల్ ద్వారా గంట సేపట్లోనే ఎకరంలో విత్తనం వేసే పనిని పూర్తిచేయొచ్చు. ఎకరానికి 10–15 కిలోల విత్తనం సరిపోతుంది.? దుక్కి, చదును చేసి పొడి మట్టిలో విత్తుకోవాలి. విత్తనం 2 అంగుళాల లోతులో పడాలి. అంతకన్నా లోతులో వేస్తే మొలక శాతం తగ్గుతుంది. విత్తిన తర్వాత 4–5 రోజులు వర్షం పడకపోయినాపర్వాలేదు. మట్టిలో తేమ పూర్తిగా ఆరిపోకుండాచూసుకోవాలి. మరీ అవసరమైతే నీటి తడిఇవ్వాలి.? సేంద్రియ మెట్ట వరిలో 40–45 రోజుల వరకుకలుపు మొలుస్తుంటుంది. సైకిల్ గొర్రు, వీడర్లతోకలుపును అదుపులో ఉంచాలి.

మెట్ట వరి సాగు చేసిన మహిళా రైతునేలల్లో కలుపు నిర్మూలన కష్టం. ఎర్రనేలల్లో కలుపు తీయటం తేలిక.? వర్షాధార వరి సాగులో మట్టిలో॥ తేమ ఆరిపోకుండా చూసుకోవాలి. పంటపాలుపోసుకునే/పొట్ట దశలో వర్షం పడకపోతే విధిగా నీటి తడి ఇవ్వాలి.? సేంద్రియ మెట్ట వరి సాగులోమొదటి నుంచీ ప్రతి 20–25 రోజులకోసారి ద్రవజీవామృతాన్ని కలిపిన 7–15 రోజులో) ఎకరానికి 200 లీటర్లు పిచికారీ చేయాలి. కనీసం 4 సార్లు చల్లాలి. ఇది వీలుకాకపోతే, ప్రతి 20–25 రోజులకోసారి ఎకరానికి 400కిలోల వర్మీ కంపోస్టు చల్లాలి.? కాండం తొలిచే పురుగు, సుడిదోమను కనిపెట్టిఉండాలి. చీడపీడలు కనిపిస్తే సేంద్రియ కషాయాలు చల్లాలి. ఎర్రనేలల్లో మెట్టసాగులో చెదలు సమస్య కూడారావచ్చు. ఎకరానికి రెండులీటర్ల వేపనూనెను 10 కిలోలఇసుకలో కలిపి ఒకసారిచల్లాలి.

నేరుగా విత్తే వరి సాగుకూలీల కొరత రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో రైతులకు సాగు కాస్తకష్టతరమౌతోంది. సమయానికి నారు మడులు సిద్ధం అవుతున్నప్పటికీకూలీల కొరత కారణంగా నాట్లు అనుకున్న సమయానికి వేయట్లేదు. దీంతో పంట వెనక్కి జరిగి తీరా వర్షాల పాలవుతోంది. కాబట్టి, వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి"సాగు చేయడం ఉత్తమం. వాతావరణ మార్పులు, రుతుపవనాల తాకిడిసరైన పంథాలో లేకపోవడం, కూలీల కొరత, అధిక కూలీ రేట్లు, పొలందమ్ముకు పెరుగుతున్న ట్రాక్టర్ల కిరాయి, ఇతర పెట్టుబడి ఖర్చులన్నింటికీఈ విధానంతో చెక్ పెట్టొచ్చు. అంతే కాదు, లాభదాయకంగా సాగుచేయవచ్చు. సంప్రదాయ వరిసాగు విధానంలో నారు పెంచటం, నాట్లువేయటం తప్పనిసరి. పొలంలో నాట్లు పడేటప్పటికే ఎకరాకు 8వేలకుపైనే ఖర్చవుతుంది. కానీ, వెదజల్లే విధానం ద్వారా యాజమానే వడ్లనువెద జల్లుతాడు. కాబట్టి, కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది. ఫలితంగా రూ.6వేల వరకు ఖర్చు తగ్గించుకోవచ్చు. ఈ విధానాన్నిఏరోబిక్ రైస్ అంటారు. నారు, నాట్లతో పని లేకుండా విత్తనాన్నిపొలంలో సీడ్ డ్రిల్తో నేరుగా వెద పెట్టుకోవచ్చు. విత్తిన 20 రోజులకుమొక్క రెండు మూడు ఆకుల దశలో నీరు పెట్టి, మెట్ట వరిని తిరిగిమాగాణి వరిగా మార్చుకోవచ్చు. వరుసల్లో మొక్కలు ఉంటాయి. కాబట్టి, యాజమాన్యం కూడా సులభంగా ఉంటుంది.

## ఎసిబి వలలో చిక్కిన అవినీతి తిమింగలం

మహబూబాబాద్, జూలై4, ప్రభాతవార్త

జిల్లా పంచాయతీరాజ్ కార్యాలయంలో విదులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దొడ్డ లలిత మంగళవారం ఏసిబి అధికారులకు చిక్కింది. జిల్లాలోని పెద్దవంగర మండలం కాన్వాయిగూడెంకు చెందిన కర్ర అశోక్రెడ్డి వైంకుంఠదామాన్ని నిర్వహించగా 9.50బిల్లు రాగా మిగిలిన 3.15లక్షలు బిల్లు కోసం పలుమార్లు కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగి తిరిగి విసుగుచెందాడు. అయితే బిల్లు మంజూరి కోసం రూ.6వేలు లంచం డిమాండ్ చేయడంతో చేసేదేమిలేక అశోక్రెడ్డి ఎసిబి అధికారులను గత నెల 3వ తేదీన పిర్యాదు చేశాడు. ఎసిబి డిఎస్పి సుదర్శన్ ఆధ్వర్యంలో కార్యాలయంలో రూ.2వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హండెడ్గా అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రధానమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి

### బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని తేజరాజు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

ఈనెల 8వ తేదీన హనుమకొండలో జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంగళవారం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని తేజరాజు, మలుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన భాస్కర్రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 8వ తేదీన కాజీపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఉత్తేజ నింపడానికి ప్రజలందరికీ





భరోసా కల్పించడానికి హనుమకొండ పట్టణంలో బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణవేణి నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్రావు, జల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారం సురేష్, కొమరపాలెం ధర్మారావు, మెరుగు సత్యనారాయణ, ఎదునూరి రమేష్, కొత్త సుధాకర్రెడ్డి, భైరి మహిపాల్ రెడ్డి, మూల కుమార్ పాల్గొన్నారు.

## డేంజర్ జోన్లో గృహాలు సేకరించి న్యాయం చేయాలి

మల్హార్రావు, జూలై 4, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రమాంలోని ఓసిపి బ్లాక్ వన్కు 500మీటర్ల డేంజర్ జోన్లో ఉన్న గృహాలను సేకరించి న్యాయం చేయాలని తాడిచర్ల డేంజర్ జోన్లో గల భూనిర్వాసితులు ఆదంఓలన నిర్వహించారు. మంగళవారం తాడిచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాసితులు మాట్లాడారు. ఆకార్యక్రమంలో భూనిర్వాసితులు బండి స్వామి, బొబ్బిలి రాజు గౌడ్, బొబ్బిలి రాజయ్య, అర్ని సత్యనారాయన, రామిడి గట్టయ్య, రామిడి రాజ సమ్మయ్య, కుర్రి రాజయ్య, నాగభూషణం, రవి, శ్రీను. శంకర్, రాజయ్య, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.




## ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షునిగా అశోక్



మల్హార్రావు, జూలై 4, ప్రభాతవార్త

తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన కుక్కడపు అశోక్ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ గ్రామ పంచాయతీ పిరధిలోగల నాగులమ్మ ఆలయ ఆవరణలో మండల స్థాయి గ్రామీన వైద్యుల సమావేశ: నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్దయర్శి బాలరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ మిడిదొడ్ల రాజు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు దొడ్ల అశోక్, జిల్లా ఛైర్మన్ లక్ష్మీ నారాయణ. జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి ముదుతనపల్లి ప్రభాకర్, ఈసి మెంబర్ లింగన్నపేట శ్రీనాథ్, సీనీయర్ వైద్యులు దేవి భూమయ్య, జంబోజు రవీందర్, వొన్న తిరుపతి రావు, చొప్పరి రాజయ్య, లింగన్నపేట శ్రీధర్, అజిత్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తాం

### రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్

మల్హార్రావు, జూలై 4, ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం నవాబుకు వ్యతిరేఖంగా పోరాటం చేసి నిజాం నిరంకుశ అరాచక పోరాటంలో అసువులు బాసిన మొదటి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని యైవైఎఫ్ఐ రాష్ఠటన అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ అన్నారు. మండలంలోని కొయ్యూర్లో 77వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోచంపల్లి కత్తెరసాల, కటికల కొమురయ్య, కుమార్ రమేష్, వెంకటయ్య, రాజయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బాకు ఫ్యాన్ల బహూకరణ

చెన్నారావుపేట, జులై 4, ప్రభాతవార్త

స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులానికి దాత జాటోతు యాకుబ్ ఫ్యాన్ను బహూకరించారు. విద్యార్థుల సౌకర్యార్థం పాపయ్యపేట గ్రామానికి చెందిన పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ యాకుబ్నాయక్ ముందుకు వచ్చారు. తనవంతు సహాయంగా గురుకులానికి రెండు ఫ్యాన్లను ప్రిన్సిపాల్ జ్యోతికి అందించారు. కాగా ఉచితంగా ఫ్యాన్లు అందించిన దాతకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# బైకులు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి

### -మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటు ఇంటిముందు దర్నా

**గార్ల, జులై4 ప్రభాతవార్త:**
ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకవ్యక్తి మృతిచెందిన విషాద సంఘటన మంగళవారం మండల పరిధి కోట్యానాయక్ తండా సమీపంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మండల పరిధి ముత్తితండా గ్రామానికి చెందిన ధరావత్ పూమ్య(45), కోట్యానాయక్ తండాకు చెందిన మరోవ్యక్తి కూలీపనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై గార్ల నుండి కోట్యానాయక్ తండాకు వెళ్తుండగా కొత్తపోచారం గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై గార్లకు వస్తున్న క్రమంలో కోట్యానాయక్ తండా మూలమలుపు వద్ద ఎదురెదురుగా వాహనాలు ఢీకొనడంతో వెనుకభాగానా కూర్చోన్న పూమ్యకు బలమైన




గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్‌సిబ్బందితో హుటాహుటీనా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వెంకటేష్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు కొత్తపోచారంలోని వెంకటేష్ ఇంటిముందు మృతదేహాన్ని ఉంచి మృతుడి కుటుంబానికి 10లక్షలు ఎక్సిగ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తు ఆందోళన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఎం, గిరిజన సంఘాల నాయకులు ఆందోళనకు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై బాణోత్ వెంకన్న, బయ్యారం ఎస్సై రమాదేవి పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. మృతుడికి బార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలసులు కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## నిర్వాసితుల గుడిసెల తొలగింపు



**దుగ్గొండి, జులై 4, ప్రభాతవార్త**
ఇల్లులేని నిరుపేదలు ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో పెద్దచెరువు శివారులో నిరుపేద గుడిసెవాసులు గుడిసెలు వేసుకొనగా ప్రభుత్వ రెవిన్యూ అధికారులు గుడిసెలను తొలగించారు. మంగళవారం లక్ష్మిపురం గుడిసెలు వేసుకొని ప్రభుత్వ స్థలంలో ఉంటున్న నిరుపేదల గుడిసెలను దుగ్గొండి తహసీల్దార్ సంపత్‌కుమార్ దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్‌ల ఆధ్వర్యంలో రెవిన్యూ పోలీస్ అధికారులు తమ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వాసితులు వేసుకున్న గుడిసెల దగ్గరకు వెళ్లి తొలగించాలని కోరగా గుడిసెవాసులు తమకు పట్టాలు ఇవ్వాలని కోరగా ఈ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేయుట చట్టరిత్య నేరం అంటూ గుడిసెలను తొలగించారు. ఈ సందర్భంగా గుడిసెవాసులకు సిబ్బందికి వాగ్వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిదులకు వాగ్వివాదం జరిగింది. ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఒకరికి గాయాలు కాగా వరంగల్ ఆసుపత్రికి తరళించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నవీన్‌కుమార్ ఆర్ఐ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కొండల్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి



**నెక్కొండ, జులై 4, ప్రభాతవార్త**
తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం నెక్కొండ మండలం గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చాగంటి వెంకటయ్య రాష్ట్ర జెసి కన్వీనర్ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మిక సమస్యలు గ్రామపంచాయతీ సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేయాలని వేతనాలు ప్రభుత్వ పీఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్‌ను 19వేలకు వేతనంగా చెల్లించాలి ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్లీపర్లకు రూపాయలు 15600 ఎలక్ట్రిషన్లను డ్రైవర్లు కారోబార్ బిల్ కలెక్టర్‌కు రూ.19500 నిర్మించాలి కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని జీవో నెంబర్ 51ని సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపి, వెంకన్న, మౌనిక, మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మాదారు రాజు, కృష్ణ, హేమలత, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో దుక్కిటెద్దు మృతి

### అస్వస్థకు గురైన అన్నదాత





**నల్లబెల్లి, జులై 4, ప్రభాతవార్త**
పిడుగుపాటుతో దుక్కిటెద్దు మృతిచెందడంతో పాటు ఓ రైతు అస్వస్థతకు గురైన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాదితులు, గ్రామస్తుల కథనం ప్రకారం నందిగామ గ్రామానికి చెందిన డుకెర మల్లయ్య అనే రైతు తన వ్యవసాయ పనుల కోసం పొలం వద్దకు ఎడ్లబండిపై వెళ్లి తిరిగి గ్రామానికి వస్తుండగా నందిగామ గ్రామ సమీపంకు చేరుకోగానే భారీ వర్షంతో కూడిన గాలివాన వీయడంతో పాటు పిడుగుపాటు పడటంతో ఓ దుక్కిటెద్దు అక్కడికక్కడే మృతిచెందింది. మరోదుక్కిటెద్దు భయంతో పరుగులు తీసింది. ఈ నేపథ్యంలో పిడుగుపాటుకు భయాందోళనకు గురైన బాదిత రైతు మల్లయ్య అస్వస్థకు గురికావడంతో స్థానికులు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరళించి చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం రైతు మల్లయ్య పరిస్థితి నిలకడ ఉందని వైద్యులు పేర్కొన్నారు. గ్రామస్తులు తెలిపారు. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు 80వేల విలువ ఉంటుందని బాదిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## మృతుడి కటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**నల్లబెల్లి, జులై 4, ప్రభాతవార్త**
మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన మంద సంపత్‌రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందడంతో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పరామర్శించారు. ముందుగా మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని ఓదార్చడంతో పాటు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి శవయాత్రలో పాల్గొన్నారు. వీరి వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఈస్తారు శేఖర్‌గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బావ్‌సింగ్, నాయకులు, నల్లగొండ సుధాకర్, కోల లింగయ్య, బత్తిని మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో బంగారం చోరి

**నర్సంపేట, జులై 4, ప్రభాతవార్త**



ఆసుపత్రిలో బందువులను చూడడానికి వచ్చిన వృద్దురాలి అభరణాలను మరో మహిళా చోరి చేసిన ఘటన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట మండలం ముగ్ధుంపురం గ్రామానికి చెందిన పెండ్యాల లచ్చుమ్మ బంధువులు ప్రభుత్వ జిల్లా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. వారిని చూడడానికి లచ్చుమ్మ సోమవారం ఆసుపత్రికి చేరుకుంది. మంగళవారం ఉదయం ఓ మహిళా వృద్దురాలు వద్దకు వచ్చి పక్కనే ఉన్న ఆఫీసులో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి డబ్బులు ఇస్తున్నారంటూ మాయమాటలు చెప్పి బయటకు తీసుకువెళ్లింది. ఆసుపత్రి పక్కనున్న గల్లీలోకి వెళ్లిన అనంతరం ఒంటిపై ఆభరణాలు ఉంటే డబ్బులు ఇవ్వడం లేదని చెప్పి వృద్దురాలు ఒంటిపై ఉన్న అర్ధతులం బంగారు చెవికమ్మలు, ఆరు తులాల ముంజేతి వెండి కడియాలు తీయమని చెప్పింది. అందుకు వృద్దురాలు ఒప్పుకోక పోవడంతో బలవంతంగా ఆభరణాలు తీయించి అనంతరం వాటిని తన దగ్గర ఉన్న సంచిలో పెట్టుకొని మహిళా ఉడాయించింది. ఆభరణాలు తీసుకున్న మహిళా పారిపోవడంతో గమనించిన వృద్దురాఉ వెంటనే ఆసుపత్రిలోని బంధువుల వద్దకు వచ్చి విషయం చెప్పింది. విషం తెలుసుకున్న బంధువులు అక్కడకు వెళ్లి పరిశీలించగా అప్పటికే మహిళా వెళ్లిపోయింది. విషయం ఆసుపత్రి సూపరిండెంట్ గోపాల్‌కు తెలపగా సిబ్బంది సీసీ పుటేజిని పరిశీలిస్తున్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**భూపాలపల్లిరూరల్, జూలై04, ప్రభాతవార్త**
భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కాసీంపల్లి గ్రామంలో పెసరి కనుకయ్య ఇంట్లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లోని వస్తువులు కాలిపోయాయి. ఈ క్రమంలో ఇంట్లోని ఫ్రిడ్జి, కూలర్, టీవీ, ఫ్యాన్లు, ఇతర సామాన్లు ద్వంసం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపక కేంద్రం వచ్చి మంటలను ఆర్పింది.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**నర్సంపేట, జులై 4, ప్రభాతవార్త**
పట్టణంలోని శివనగర్‌కు చెందిన మేడిగౌతమ్‌కుమార్ అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక సిఐ పులి రమేష్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన గౌతమ్‌కుమార్ ఇదే గ్రామానికి చెందిన గడ్డం రాధికను 2017లో వివాహం చేసుకున్నాడు. పట్టణంలోని శివనగర్‌లో గదిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. గత కొద్ది రోజులుగా భార్యభర్తల మధ్య చిన్న చిన్న విషయాలలో మనస్పర్దలు ఏర్పడి గొడవలు జరుగుతున్నాయి. దీంతో క్షణికావేశానికి గురైన గౌతమ్‌కుమార్ మంగళవారం తెల్లవారు జామున 1గంటల ప్రాంతంలో కిరాయికి ఉంటున్న రూమ్‌లో ఫ్యాన్‌కు చీరతోఉరివేసుకొని మృతిచెందారు. వీరికి బాబు పాప ఉన్నారు. మృతుడి తమ్ముడు కార్తిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



## ఆచార్య సురేష్‌లాల్‌కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 (ప్రభాతవార్త) : కేయూ క్యాంపస్ ప్రిన్సిపాల్, అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్‌కు అర్థశాస్త్ర విభాగపు అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన డెవలప్మెంట్, సస్టైనబులిటీ సొసైటీ ఫెలోగా ఎంపికైనందుకు ఘనంగా సన్మానం చేశారు. 27సంవత్సరాల అధ్యాపక వృత్తి అనుభవం కలిగిన ఆచార్య సురేష్‌లాల్ దగ్గర దాదాపు 16మంది పీహెచ్‌డీ విద్యార్థులు పరిశోధన పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగపు అధ్యాపకులు డాక్టర్ ఎస్.విద్యాసాగర్, డాక్టర్ ఎ.సాంబశివరావు, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ డి.సత్యనారాయణ, పరిశోధక విద్యార్థులు, డాక్టర్ ఎం.రాజన్న, దేవక్క, బోధనేతర సిబ్బంది, ఆబిడ్ అలీ, దాస్, కొమురమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి, జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు సన్మానం



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 (ప్రభాతవార్త) : గురుపౌర్ణమి, జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ వైద్యులైన డాక్టర్ బోరగాల రాజమోహన్, డా.కోడెం రామ్మోహన్‌ను ఫార్మసీ కళాశాలలో ఘనంగా డా.ఎల్పి.రాజ్‌కుమార్, ఫార్మసీ ప్రొ.గాదె సమ్మయ్యలు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ వైద్యులు వారు అందించిన సేవలకు గురు పౌర్ణమి నాడుజాతీయ వైద్య దినోత్సవంలో భాగంగా సన్మానించడం గర్వకారణంగా వారు తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య కృష్ణవేణి, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ సిటీ అధ్యక్షులుగా పాడిచెట్టి విష్ణువర్ధన్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 (ప్రభాతవార్త) : తెలుగు వెలుగు సాహితీ వేదిక వరంగల్ ట్రై సిటీ అధ్యక్షులుగా డాక్టర్ పాడిచెట్టి విష్ణువర్ధన్‌ను నియమించారు. ఈ మేరకు తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్‌రావు నియామక ప్రతిని అందించినట్లు విష్ణువర్ధన్ స్వీయ ప్రకటనలో తెలిపారు. వరంగల్, హన్మకొండ, కాజీపేటలను కలిపి వరంగల్ సిటీగా పరిగణించబడుతుందని, ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్న విష్ణువర్ధన్ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరును చూసి ఆయనను నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా టీవీఎస్‌వీ ప్రతినిధులు, బంధువులు, శ్రేయోభిలాషులు విష్ణువర్ధన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం



### - చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- హన్మకొండ: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనం అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌లు పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ పోరాట యోధులను స్మరించుకునేందుకు సమావేశ హాల్ కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహనీయుల చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలిసేలా ప్రభుత్వమే అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడుతున్న తమను చూసి అనేక మంది తెలంగాణ వస్తే ఏముంది అంటూ హేళన చేస్తూ నవ్వేవారు కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అన్ని వర్గాల సంక్షేమంతో పాటు అభివృద్ధి జరుగుతుంది అని నిరూపించామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళల పేరిట అనే సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో పీడీ శ్రీనివాస్‌కుమార్, బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, దొడ్డి కొమురయ్య, ఫౌండేషన్ సభ్యులు వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

#### సిపిఐ ఆధ్వర్యంలో....

నేటి సమాజానికి వారి అందించిన స్ఫూర్తితో అంతరాలు లేని సమాజం కొరకు అవినీతికి లంచగొండితనానికి వ్యతిరేకంగా నేటి ప్రజలకు విద్య వైద్యం, కూడు, గూడు ఉపాధి కోసం ఉద్యమించవలసిన బాధ్యత అందిపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పిలుపునిచ్చారు. బాల సముద్రం సిపిఐ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, బత్తిని అనిల్‌కుమార్, ప్రణీత్, వేల్పుల చరణ్, అఖిల్, పవన్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కుక్కల ప్రశాంత్, ఏవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ కే.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులకు నివాస స్థలాలకు దరఖాస్తు ఆహ్వానం

### - సిక్స్‌మెన్ కమిటీ

ప్రభాతవార్త- హన్మకొండ: వరంగల్ నగర పరిధిలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందించాల్సిన నివేశన స్థలాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిక్స్ మెన్ కమిటీ తెలిపింది. నివేశన స్థలాల కోసం ఏర్పడిన సిక్స్‌మెన్ కమిటీ మంగళవారం సమావేశమైంది. కన్వీనర్ బీఆర్ లెనిన్, కో కన్వీనర్లు బొక్క దయాసాగర్, వేముల నాగరాజు, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపూరి సుధాకర్, బొల్లారపు సదయ్యలు పాల్గొన్న సమావేశంలో నిర్ణయాలను తీసుకున్నారు. కాకతీయ, ఏకశిల జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటిలలో సభ్యులుగా లేని జర్నలిస్టుల నుండి దరఖాస్తులను ఆహ్వానించాలని నిర్ణయించింది. నేడు, రేపు 5, 6వ తేదీల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్ర 5 గంటల వరకు దరఖాస్తులు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసి ప్రత్యేక కౌంటర్లో స్వీకరించబడుతాయని వెల్లడించారు. ఇందుకుగాను సిక్స్‌మెన్ కమిటీ నిబంధనలను రూపొందించిందన్నారు. ఐదు సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్నవారి నుండి దరఖాస్తు స్వీకరించాలని నిర్ణయించింది. దరఖాస్తు ఫారంలో పూర్తి సమాచారం అందించాలని వర్కింగ్ జర్నలిస్టులకు పిలుపునచ్చింది. అనుభవాన్ని ధృవీకరణ పరిచే జిరాక్స్ ప్రతులను దరఖాస్తులకు జత చేయవలెనని కమిటీ స్పష్టం చేసింది.

# విభజన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

### - నాయిని రాజేందర్‌రెడ్డి



ప్రభాతవార్త- హన్మకొండ: రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేంద ర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్రం ఇస్తూ తెలంగాణ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడ్డారని దూర దృష్టితో నిరుద్యో యువకుల పట్ల ఆలోచించి తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వడం జరిగిందన్నారు. ఐదు దశాబ్దిలుగా కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరి నెలకొల్పాలని పార్టీలకు అతీతంగా ఉద్యమాలు చేసినటువంటి నాయకులు, ఉద్యమ నాయకులమని చెప్పుకుంటున్నటువంటి నాయకులు, నాడు ప్రజాప్రతినిధులుగా, ఈ రాష్ట్ర ప్రభుత్వంలో అధికారంలో ఉండి కేంద్రంలో ప్రభుత్వంలో అధికారంలో ఉండి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయాన్ని పెడచెవిన పెట్టారన్నారు. బిజెపి పార్టీ ఎన్నికలు వస్తున్న తరుణంలో తెలంగాణలో తన మనుగడను కొనసాగించేందుకు శంకుస్థాపనల పేరిట ముందుకు రావడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని దూర దృష్టితో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్, రిపేర్ యూనిట్‌ను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2009 సంవత్సరంలో మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ కాజీపేటకు ఇవ్వడం జరిగిందన్నారు. వ్యాగన్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ కోసం మడికొండ సమీపంలో ఉన్న మెట్టు రామలింగేశ్వరస్వామి టెంపుల్ సమీపంలో దేవాదాయ శాఖకు సంబంధించిన 54 ఎకరాల భూమిని నల్లారి కిరణ్కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఉన్న సమయంలో లాండ్ అక్వేషన్ కోసం కోర్టు డైరెక్షన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్లు రిలీజ్ చేసి దేవాదాయ శాఖకు చెల్లించి 54 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం రైల్వేకు అప్పచెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, జిల్లా ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ పి.రామకృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లాబేగ్, జిల్లా ఐఎన్‌టియూసి చైర్మన్ కూర వెంకట్, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, ఏఐయూడబ్ల్యూసీ అధ్యక్షురాలు గుంటి స్వప్న, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి పెల్ల రాహుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

**రాయపర్తి, జులై 4, ప్రభాతవార్త**

రాష్ట్ర పంచయాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో బిఆర్ఎస్ నాయకులు గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, జిల్లా పార్టీ నాయకులు,బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతుబంధ్ అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావులతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, గబ్బెట బాబు, ఉండటి సతీష్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మార్గం



సారంగం, స్థానిక సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపిటిసిలు బిల్లా రాధికసుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, జిల్లా రైతుబంధ్ డైరెక్టర్ మందాటి సుదర్శన్‌రెడ్డి, మండల పార్టీ యూత్ అధ్యక్షులు ముత్తడి సాగర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వకాశి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి. ఉస్మాన్, మల్లపు వెంకటేశ్వర్లు పార్టీ సహాయ కార్యదర్శి దౌడిశెట్టి రామారావు, సర్పంచ్‌లు లేతాకుల యాధవరెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, చిన్నాల రాజాబాబు, మాంజ్యానాయక్, మండల పార్టీ నాయకులు మచ్చ సత్యం, ముద్రబోయిన సుధాకర్, చందురామ్, సత్తూరి నాగరాజు, పోగులకొండ వేణు, ఎండి అక్బర్, సంకినేని ఎల్లస్వామి, చందుసతీష్, గారె కిరణ్, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, గారె వెంకన్న, ఐత సంపత్, ఐత రవి తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు మినరల్‌వాటర్ ప్లాంట్ బహూకరణ

**పర్వతగిరి, జులై 24, ప్రభాతవార్త**

మండలంలోని చింతనెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రవాస తెలంగాణ వాసులు పేద విద్యార్థులకు మంచినీటి శుద్ధి యంత్రాన్ని అందజేశారు. అమెరికాలో స్థిరపడిన రేణుక బొక్కమేడవరం, పల్లెపాటి స్వామిరావు, రాదమ్మ, మేదవరం సరోజినిదేవి గార్ల జ్ఞాపకార్థం మంచినీటి యంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి వారి బంధువులైన సుదర్శన్‌రెడ్డి లక్ష్మణ్‌రావు ఉషా హాజరై ప్లాంటును పాఠశాలకు అందింపచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గటిక సుష్మా మహేష్, నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి, ఉపాధ్యాయులు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎక్జిక్యూటీవ్ మేనేజర్ రమేష్, కమ్యూనిటి ఎక్జిక్యూటీవ్ యంవిరావు, రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, టెక్నీషియన్ నాగరాజు పాల్గొన్నారు.

# కేయూ వీసీని కలిసిన పార్ట్‌టైం అధ్యాపకులు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :**




కేయూ పార్ట్ టైం లెక్చరర్స్ కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్‌ను కలిశారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ తాటికొండ రమేష్ స్పందిస్తూ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లుతానని, క్యాబినెట్ సబ్ కమిటీకి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం డాక్టర్ దేవజీ నాయక్, సోల్తికిరణ్‌గౌడ్, డాక్టర్ భాగ్యమ్మ, డా.కిరణ్‌కుమార్, డా.కుమార్ డాక్టర్ సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :**

రాష్ట్ర విశ్వవిద్యాలయాల బోధనేతర, విశ్రాంత ఉద్యోగులకు పీఆర్‌సీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం 2021 ఆగస్టు మాసంలో జీఓఎంస్.93 జారీ చేశారు. దానికి అనుగుణంగా రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ తెలుగు, శాతవాహన, జెఎన్‌టీయు, మహాత్మాగాంధీ, వ్యవసాయ ఉద్యానవన, వెటర్నరీ, తెలంగాణ, పాలమూరు విశ్వవిద్యాలయాలకు ఇప్పటికే అమలవుతున్నది కానీ కేయూలో మాత్రం 2013లో నియామకమైన 80మంది ఉద్యోగుల పీఆర్‌సీ అమలు విషయంలో ఎటువంటి స్పందన లేక సంవత్సరకాలంగా అధికారులు నిర్లక్ష్యానికి గురిచేస్తున్న విషయాలను, వివిధ బోధనేతర ఉదోయగుల సమస్యలను కేయూ ఎన్‌జీవో, నాల్గవ తరగతి సంఘాల బాధ్యులు గౌరవ ఉన్నత విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డిని తన నివాసంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావును మినిస్టర్స్ క్వార్టర్‌లోకలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందుకుగాను మంత్రి స్పందించి విద్యాశాఖ మంత్రి సమస్యలను పరిష్కరించాలని కోరారు. మంత్రి సబితా స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారన్నారు. కార్యక్రమంలో కేయూ ఎన్‌జీవో నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లకావత్ యాదగిరి, వల్లాల తిరుపతి, మహ్మద్ అబ్దుల్ శూకూర, పి.కొమురయ్య, ఎతిరాజుల సతీష్‌బాబు, అంకూశ్ పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి మంగళవారం తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్శిటీ ఫార్మసీ కళాశాల ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు




సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ ఆర్డీప్రసాద్, జేఏసీ కో చైర్మన్‌జరుపుల చందులాల్, టెక్నికల్ ఇన్‌చార్జి డా.ఎం.సంగీత్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ డా.టి.నాగయ్య, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ కల్పన, డాక్టర్ స్వప్న, డాక్టర్ శశిధర్, డాక్టర్‌సుకన్య, డాక్టర్ ఉషాకిరణ్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ విజయ్‌కుమార్,డాక్టర్ శ్రీధర్‌రావు, డాక్టర్ భాగ్య తదితరులు పాల్గొన్నారు.






# బాధిత కుటుంబానికి ఉషాదయాకర్‌రావు పరామర్శ

**రాయపర్తి, జులై 4, ప్రభాతవార్త**

మండలంలోని మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ గ్రామ ఉపసర్పంచ్ ఈదులకంటి రవీందర్‌రెడ్డి తాత దోపటి గోపాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగకుమార్‌గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతుబందు అద్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, జిల్లా పార్టీ నాయకులు వనజరాణి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, నయీం, చెవ్వ కాశినాథం, రామారావు, సర్పంచ్ లేథాకుల సుమతియాదవరెడ్డి, యాదగిరిరెడ్డి, గూడెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలి



**రాయపర్తి, జులై 4, ప్రభాతవార్త**

ఈ నెల 7న వరంగల్ జిల్లాలో నిర్వహించే ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి కందికట్ల విజయమాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా ఈ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు సాధించిందని ఎమార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగని పోరాటాలు ఈ సమాజానికి ఎనోన్న ఫలితాలు వచ్చాయని అన్నారు. ఇటువంటి గొప్ప ఉద్యమానికి మాదిగ జాతి ప్రజలు ఎప్పటికి తోడ్పాటు అందిస్తూ ఉంటున్నారు. రాయపర్తి మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి మాదిగ జాతి ప్రజలు ఛలో వరంగల్ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారపు శ్రీనివాస్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఐత రాజుమాదిగ, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు వశపాక కుమార్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డీఎఫ్‌లో ఉచిత ఇంటర్మీడియట్ విద్య

**పర్వతగిరి, జులై 4, ప్రభాతవార్త**

ఆర్‌డిఎఫ్ కళాశాల ఆధ్వర్యంలో 10వ తరగతి చదివి ఉత్తీర్ణత సాధించి, లేదా ఫెయిల్ అయిన బాలికలకు పదవ తరగతి బేసిక్స్ అందించి ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా హాస్టల్ వసతితో అందిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం బేసిక్ విద్య, రెండవ సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరం, మూడవ సంవత్సరం ఇంటర్ ద్వీతీయ సంవత్సరం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అనుకున్న విద్యార్థినులు అదనపు సమాచారం 9963316930 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

**దుగ్గొండి, జులై 4, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని స్వామిరావుపల్లి, జాఫర్‌పల్లి, మైసంపల్లి, గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో యాత్రను మంగళవారం నిర్వహించారు. ముందుగా మాధవరెడ్డికి మంగళహారతులతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా



వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుంది అనుకుంటే ఒకరికి కూడా ఇవ్వలేదన్నారు. గత 9 ఏళ్లుగా పాలకులు నియోజకవర్గంను ఏమి అభివృద్ధి చేయలేదన్నారు. నకిలీ విత్తనాలు ఎరువులతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఇంకా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ధరణి పేరుతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి పలువురు మాధవరెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రల్ల బాబు, వేముల ఇంద్రదేవ్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, రామారావు, బొనగాని ఆగయ్య, సొదారపు బాలయ్య, గిన్నెస్వామి, కొలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గరోహన వాహనానికి మైక్‌సెట్ అందజేత

**ఖానాపురం, జులై 4, ప్రభాతవార్త**

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో తలపెట్టిన స్వర్గరోహన వాహనం కొనుగోలులో భాగంగా మంగళవారం విలేజ్ డెవలప్మెంట్ సొసైటికి చైతన్యయూత్ అసోసియేషన్ వారు మైక్ సెట్ అందజేశారు. స్వర్గరోహణ వాహన కొనుగోలులో భాగంగా దానికి బ్రాండెడ్ అయిన ఆహుజ కంపెని సంబందించిన అంపిఫైర్, రెండు మైకులు, ఒకమౌత్, 100 ఫీట్ల మౌత్‌వైర్, దాదాపు 15400 రూపాయల విలువ గల మొత్తం సెట్‌ని మా సంఘం చిన్న సంఘమైన డబ్బుల విషయంలో ఏమి రాజీపడ కుండా చైతన్య యూత్ అసోసియేషన్ వారు కొని విలేజ్ డెవలప్మెంట్ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు కత్తుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి తోట రవి, ఉపాధ్యక్షులు వెన్ను పూర్ణచందర్, బైరగోని సుధాకర్, కొండ సురేందర్, బత్తిని ఉమేష్,



ఆకుల ఉపేందర్, అలువాల మధు, కూస కుమార్, చెంచాల లక్ష్మి, నారాయణ, పోతరాజు కరుణాకర్, బెల్లి యాకస్వామి, శ్రీచైతన్య యూత్ అసోసియేషన్ కార్యదర్శి చూపూరి ప్రశాంత్ చేవాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్నా



**నల్లబెల్లి, జులై 4, ప్రభాతవార్త**

ప్రార్థించే పెదవుల కన్నా నిత్యం ఎదుటివారికి సేవ చేసే చేతులు మిన్నా అని మండలంలోని మేడపల్లి ప్రభుత్వ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రు పేర్కొన్నారు. మంగళవారం పాఠశాల స్కూల్ అసిస్టెంట్ మార్క కుమారస్వామి అనే ఉపాధ్యాయుడు తన సొంత ఖర్చులతో 18వేల రూపాయల విలువ చేసే రాత పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రాంచంద్రు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కుమారస్వామి అనే ఉపాధ్యాయుడు తనకు తోచినంత పేద విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయమని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. చేతి రాత నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవడానికి హింది, ఇంగ్లీష్, తెలుగు రాత పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులను చదువుల్లో రాణించేవిధంగా ఇలాంటి ప్రోత్సహకాలు అందిస్తే ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల బోధనలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం పుస్తకాల దాతను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్‌ను విజయవంతం చేయాలి



**నల్లబెల్లి, జులై 4, ప్రభాతవార్త**

ఈ నెల 7వ ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ పట్టణంలో ఛలో వరంగల్ మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, ఎంఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తిక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మాదిగల చైతన్యసమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ లక్ష్యాన్ని సాధించడం కోసం జరుగుతున్న పోరాటాన్ని ప్రస్తుత పరిణామాలను మాదిగ సోదరులకు వివరించడం జరిగిందన్నారు. ఏబిసిడి వర్గీకరణే లక్ష్యంగా ప్రతి మాదిగ సోదరుడు ఉద్యమించాలని దీని కోసం ఈ నెల 7న జరిగే ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ మహాసభకు అధిక సంఖ్యలో వరంగల్‌కు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ములుగు జిల్లా కన్వీనర్ కర్ణాకర్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ చైతన్య, స్థానికులు జన్ను ప్రభాకర్, నాగెల్లి అనిల్, సాగర్, నవీన్, పవన్, శ్రీకాంత్, ప్రకాష్, బొట్ల నరేష్, యోసేబు, సాల్మాన్, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 8న ప్రధాని మహాసభను విజయవంతం చేయాలి



**నర్సంపేట, జులై 4, ప్రభాతవార్త**

ఈ నెల 8న దేశ ప్రధాని నరేంద్రమోడి వస్తున్నందున కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ అన్నారు. మంగళవారం మేరబూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఉన్న 31 బూత్‌లలో బూత్ అధ్యక్షులు వారి కమిటీ సభ్యులతో అల్పాకాళిక విస్తరాక్ కోడె అశోక్ బూత్ పరిస్థితి, బూత్ స్థాయిలో ప్రధాని నరేంద్రోడీ 9 ఏండ్ల పాలన కనపత్రాలను ఇంటింటికి పంచారు. అనంతరం వారు ప్రధాని నరేంద్రమోడి సభను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యకర్తలు, బిజెపి అభిమానులు, నాయకులు, అధిక సంఖ్యలో హాజరై 8న జరిగే మహాసభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, ప్రధాన కార్యదర్శులు, బిజెపి కొంపెల్లి రాజేందర్, కల్వచర్ల రామానంజనేయులు, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, యువ మోర్చా అధ్యక్షులు గూడూరు సందీప్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ శ్రీను, శక్తి కేంద్రం ఇంచార్జి కూనమళ్ల పృధ్వి, కందగట్ల నాగరాజు, చింతం విజయరాణి, బూత్ అధ్యక్షులు వల్లాజి నరేందర్, జూలూరి రాజేష్, రాజ్‌కుమార్, భవాని, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## దొడ్డి కొమురయ్య పోరాటస్ఫూర్తిని కొనసాగిద్దాం

**- జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కుండె లింగమూర్తి**

**నర్సంపేట, జులై 4, ప్రభాతవార్త**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోదుడు దొడ్డి కొమురయ్య పోరాటస్ఫూర్తిని కొనసాగిస్తామని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం జీఎంపీఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కుండె లింగస్వామి అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముగ్ధంపురం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డికొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా వారికి నివాళ్లర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం రవడానికి భూమి, భుక్తి విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వం ఒక ఘటన. ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ గలాన్ని ముక్తకంఠంచిన యోదుడు దొడ్డి కొమురయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి కొమ్ము బాలకొమురయ్య, వేల్పుల మధుకర్, కొమ్ము భీమన్న, కొమ్మరాజు, చిరంజీవి, మల్లేష్, ఒదేలు తదితరులు పాల్గొన్నారు.

## వేతన కార్యదర్శి ఓంకార్‌కు సన్మానం



**దుగ్గొండి, జులై 4, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సోమ ఓంకార్ వేతన కార్యదర్శిని కిల్లీ సంఘం అధ్యక్షుడు నరహరి రాజ్‌కుమార్‌రెడ్డి, మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వేతన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. రైతులకు సకాలంలో బ్యాంకు రుణాలు, నాణ్యమైన ఎరువులు అందేవిధంగా చేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాలడుగుల చంద్రమౌళి, ఎలకంటి స్వామి, రమణారెడ్డి, రాజేందర్, దొనపాటి ఓంకార్, వినయ్, దండు రాజేందర్, కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు కార్యకర్తలు

**చెన్నారావుపేట, జులై 4, ప్రభాతవార్త**



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు కర్ర పెద్ద ఐలయ్య, కర్ర చిన్న ఐలయ్యలు పార్టీలో చేరగా వారిని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, చిప్ప ఈశ్వర్, గందం బుచ్చిరాములు తదితరులు ఉన్నారు.

# నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**-రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ**

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు లోడే శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 8న శనివారం వరంగల్‌లో జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అల్లే జనార్దన్, జిల్లా సీనియర్ నాయకులు పానకంటి వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిడి సురేష్, గూడబోయిన



సురేష్, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు జాడి రాంబాబు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దంతానపల్లి నరేందర్, జిల్లా గిరిజన వనబంధు కన్వీనర్ భూక్య రతన్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శులు మల్లెడ్డి సుధాకర్‌రెడ్డి, లౌంక రాజు, మండల ఉపాధ్యక్షుడు చీకట్ల యకస్వామి, మండల కార్యదర్శి మటూరి సత్యనారాయణ, మండల కోశాధికారి గాదె శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలకు విద్యార్థుల ఎంపిక పరీక్షలు

**6వ తేదీన పాలంపేటలో నిర్వహణ**

**మండల విద్యాశాఖాధికారి సామల శ్రీనివాస్**

**మండల నోడల్ ఆఫీసర్ తాళ్లపల్లి ప్రభాకర్**

**వెంకటాపూర్, జూలై 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 6వ తేదీన పాలంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ సామల శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ తాళ్లపల్లి ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రవేశాలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అర్హులని వారు పేర్కొన్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో మూడు అంచెలుగా ఎంపికలు ఉంటాయని వారు అన్నారు. 4వ, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరుకావాలని, తమ వెంట స్టడీ సర్టిఫికెట్‌తో పాటు పుట్టిన తేదీ 3,4 తరగతుల ప్రోగ్రేస్ రిపోర్ట్స్, ఆధార్, కుల ధృవీకరణ, 10 పాస్ ఫోటోలు వెంట తీసుకొని రావాలని వారు సూచించారు. ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు స్థానిక పాఠశాల పీఈటి బల్లూరి వేణు ను సంప్రదించాలని తెలిపారు. మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్, నాగేందర్, లవణిక లు ఎంపిక పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని వారు వివరించారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులకు ఇది చక్కటి అవకాశమని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## బంజరుపల్లి పాఠశాలకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు పంపిణీ



**ములుగు రూరల్ ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికై ప్రతి ఒక్కరూ తమ తమ సహకారము అందించి ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పాటుపడాలని బంజరుపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పింగళి శరత్‌బాబు అన్నారు. ప్రవాస భారతీయురాలు బుర్ర హరిత సహకారంతో ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పింగిళి నాగరాజు బంజరుపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 31 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని, ఇందుకొరకు ట్రస్ట్ తరపున సహాయ సమాకారాలు అందించడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, జంగాలపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్.వీరేందర్, ఉపాధ్యాయులు మద్దిపల్లి శ్రీలత, ఎస్ఎంసి సభ్యులు తప్పట్ల గణపతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ నర్సింగ్, అంగన్వాడీ టీచర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా అంగన్వాడీ టీచర్ రాజీనామా

**-అంగన్వాడీ పోస్టును వెంటనే భర్తీ చేయాలంటున్న గ్రామ సర్పంచ్**

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా ఒతిరెడ్డి శ్రీదేవి 1991 నుండి 2023 వరకు అంగన్వాడీ టీచర్ ఉద్యోగం చేయడం జరిగింది. చింతిరెడ్డి శ్రీదేవి వాళ్ళ కొడుకులు, కుమార్తెలు అమెరికా దేశంలో స్థిరపడడం వలన తన వృత్తికి 2023 జూన్ నెలలో స్వచ్ఛందంగా రాజీనామా చేసి అమెరికా దేశంకు వెళ్ళడం జరిగింది. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని గ్రామంలో అర్హత కలిగిన వారిని అంగన్వాడీ టీచర్‌గా నియమించాలని గ్రామ సర్పంచ్, గ్రామప్రజలు కోరుతున్నారు.

## జీఓ నెం.46 రద్దుకై ములుగులో కాంగ్రెస్ ధర్నా



**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** జీవో నెంబర్ 46ను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు బోనోతు రవి చందర్ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ములుగు జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ నియామకాల్లో ములుగు జిల్లా కు అన్యాయం జరుగుతుందని, కేవలం 2 శాతం మాత్రమే ఇచ్చారని దీనితో నిరుద్యోగులు నష్టపోతున్నారని ఆన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, టౌన్ ప్రెసిడెంట్ చింతనిప్పుల బిక్షపతి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ పూజలు



**ఏటూర్‌నాగారం, జూలై 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు రాజ్ కుమార్ స్వామివారికి అన్నపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ భక్తుల సమకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాడూరి రఘు, పొరెడ్డి ప్రమీల, భట్ట తిరుపతి, కమ్మరి చంద్రబాబు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకారం అందించాలి

**లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పింగిలి శరత్ బాబు**

**ప్రియనేస్తం ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు**

**ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి**



**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వరంగల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పింగిలి శరత్ బాబు అన్నారు. ప్రవాస భారతీయు రాలు హరిత బుర్ర సహకా రంతో ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పింగిలి నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని బంజరుపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 31 మంది విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని, ఇందు కోసం ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు చేయూతనందిస్తున్న ప్రియనేస్తం ట్రస్ట్ వారికి, ప్రవాస భారతీయురాలు హరిత బుర్రకు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పింగిలి శరత్ బాబు, ట్రస్టు సభ్యులు శ్రీహరికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరేందర్, ఉపాధ్యాయురాలు మద్దిపల్లి శ్రీలత, ఎస్ఎంసి సభ్యులు తప్పట్ల గణపతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ నర్సింగ్, అంగన్‌వాడీ టీచర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో దొడ్డి కొమురయ్య వర్ధంతి



**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు చాంద్ పాషా, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చింతనిప్పుల బిక్షపతి, సీనియర్ నాయకులు యూసం రవికుమార్, గండె శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, రేవంత్ యాదవ్, నూనేటి శ్యాం, ఎల్లావుల అశోక్, బోడ రఘు, రమేష్, నాగరాజు, అంకూస్, అజ్జు భాయ్, కొంగరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**ఏటూర్‌నాగారం, జూలై 4, ప్రభాతవార్త:** వరంగల్‌లో ఈ నెల 8న జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు , నాయకులు, అభిమానులు విజయవంతం చేయాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ మంగళవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ప్రపంచంలోని నలు మూలల దేశాధి నేతలు మెచ్చిన ప్రపంచ నాయకుడని, భారతదేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటిన మహనీయుడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడని అలాంటి వ్యక్తి ఒరుగల్లుకు విచ్చేయుచున్నకార్యకర్తలు, అభిమానులు పిలుపునిచ్చారు. దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, ఓబీసి జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు గద్దం సత్యం, యువ మోర్చ మండల అధ్యక్షులు వినుకోళ్ల చక్రవర్తి, కర్నె సంపత్, వావిలాల జనార్దన్, శ్రీనివాస్, కృష్ణ, సతీష్, పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

## ఆగష్టు 5 వరకు వివరాలు అందజేయాలన్న జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణఆదిత్య

**ములుగు జిల్లా, ప్రభాతవార్త:** మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణఆదిత్య, ఐటిడిఏ పీవో అంకిత్, ఓఎస్డీ అశోక్‌కుమార్, జడ్పీటీసీ పాయం రమణ, హరిబాబులతో కలిసి ఇంటింటా ఇన్నోవేటర్ 2023 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణఆదిత్య మాట్లాడుతూ .. ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు ఆగష్టు 5 వరకు పంపాలని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఆవిష్కరణలు మొదలగున్నవి అంగీకరించబడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆవిష్కరణలు తమ ఆవిష్కరణకు సంబంధించి 6 వాఖ్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కరణకు పేరు, ఫోన్ నెంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామంపేరు, జిల్లా పేరు తదితర వివరాలను సెల్ నెంబర్ 9100678543కు వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి ధరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగష్టు 5 అని, అందుకున్న ధరఖాస్తుల నుండి మొదటి షార్ట్ లిస్టు తరువాత 5 ఆవిష్కరణలు ప్రధర్శనకు ఎంపిక చేయబడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రమాదేవీ, కలెక్టరేట్ కార్యాలయ ఏవో విజయ్‌భాస్కర్, ఐటిడిఏ డీడీ పోచం, డీపీఆర్వో రఫిక్, ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్, టీఎస్ఐ సీ కో.ఆర్డినేటర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోడి సభను విజయవంతం చేద్దాం

## ప్రచార రథాన్ని ప్రారంభించిన తూర్పు నేత గంట రవికుమార్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్‌లో నిర్వహించే విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బిజెపి తూర్పు నేత గంట రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సభ ప్రచార రథాన్ని వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని మోడి తన పాలనలో దేశాన్ని ప్రపంచంలోనే ఉత్తమంగా నిలిపారన్నారు. జులై 8న ప్రధాని మోడి వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పర్యటించనున్నట్లు అలాగే కాజిపేటలో రూ.486 కోట్లతో ఓవర్‌హూలింగ్ వ్యాగన్ వర్క్‌షాప్ వ్యాగన్‌తయారి యూనిట్ ప్రారంభిస్తారని తెలిపారు. దీంతో పాటు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అదే రోజు ఉదయం 9.30లకు హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే విజయ సంకల్ప సభలో లక్షలాదిగా ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్‌షా, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్‌గుప్తా, వరంగల్ తూర్పు నాయకులు వన్నాల వెంకటరమణ, ఎస్సీ మోర్చా నాయకులు మాదాసి రాజు, బిజెపి నాయకులు రఫి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలపై దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించండి

## సర్పంచ్,ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు

**ఐనవోలు,జులై04,ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో ప్రజలకు ఎనో ్న ఆశలు చూపి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని ముల్కలగూడెం గ్రామ సర్పంచ్,ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు ప్రజలకు పిలుపునిచ్చారు.తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలో జీఎంపీఎస్,ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలోని బానీస బతుకల విముక్తి కోసం,నిజాం సరా ్కరకు తొత్తులుగా ఉన్న గడిల పాలనను ఎదిరించి సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య అమరుడైయ్యారన్నారు.కొమురయ్య రగించిన స్ఫూర్తితో అప్పటి ప్రజలు గడిలను బద్దలు కొట్టి దొరలను తరిమికొట్టి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు పిడుగు దయాకర్,అఖిల భారత యాదవ సంఘం జిల్లా నాయకులు రాజారపు రాజు,జీఎంపీఎస్ మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు,జిల్లా కమిటీ సభ్యులు నాయిని శ్రీకాంత్,పిడుగు కొమురయ్య,ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు మడిగె నాగరాజు,నాయకులు గుండేకారి బాబురావు,సంగి శ్రీను,ముటిక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి వేడుకలు



**భీమదేవరపల్లి జూలై4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు మంగళవారం మండల కురుమ సంఘం అధ్యక్షులు గౌడ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్తూపం వద్ద ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి అశోక్ ముఖర్జీ ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదని భూమి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని తొలి అమరుడు గా నిలిచిన మహనీయుడని దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ జిల్లా కార్యవర్గ సభ్యులు గోదల సంపత్, అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షులు ఆదరి రవీందర్, దొంగల కొమరయ్య, ఆదరి శ్రీనివాస్, సదానందం, జక్కుల నాగరాజు, మల్లికార్జున్, ఉదయ్, దొంగల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల బాంధవ్యుడు సిఎం కేసిఆర్ : ఎమ్మెల్యే శంకర్‌నాయక్



**ఇనుగుర్తి, జూలై 4, ప్రభాతవార్త** గిరిజనుల భాంధవ్యుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మీత్యాతండాలో గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమానికి విచ్చేయగా తండా సర్పంచ్ నరేస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎన్నో సంవత్సరాలుగా గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు ఏ ముఖ్యమంత్రి ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదన్నారు. ఒక్క మిత్యాతండాలోని 158మంది గిరిజన రైతులకు 310 ఎకరాల 22గుంటలకు పట్టాలిచ్చామన్నారు. వీటన్నింటికి రైతు బంధు రానున్నట్లు తెలిపారు. రైతుల సహాకారంతో కేసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఎంపిపి ఎర్రబెల్లి మాదవి,జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి,తహశీల్దార్ అబిదలీ,ఎంపిడిఓ పార్ధసారధి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్,రైతు బందు గ్రామకోఆర్డీనేటర్ బైరు కొంరయ్య,బానోతు బాలు నాయక్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్, భూక్య రవి,నెల్లికుదురు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బీముడు,వివిద గ్రామాల ఎంపిటీసిలు, సర్పంచ్‌లు,గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల బిజెపి నాయకులు

**భీమదేవరపల్లి జూలై4 ప్రభాతవార్త:** జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ తమ నివాసంలో ఏర్పటి చేసిన జన్మదిన వేడుకల్లో భీమదేవరపల్లి మండల బిజెపి నాయకులుపాల్గొన్నారు. మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పుల్నేని సుధాకర్ రావు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పుల్నేని సుధాకర్ రావు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సారయ్య పురస్కరించుకొని మండల బిజెపి నాయకులు నోముల బిక్షపతి పుష్పగుచ్చం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితర బిజెపి నాయకులు పాలొన్నారు.



# మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజనాల

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు 67వ జన్మదినం సందర్భంగా వరంగల్ చౌరస్తాలో కేక్ కట్‌చేసి పేద ప్రజలకు సుమారు 100 స్టీల్ వాటర్ బాటిల్లను, అలాగే స్వీట్లు పండ్లను పంపిణి చేసి మంత్రిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, గంగసాని కృష్ణారెడ్డి, ఎంపి తహేర్, పోలెపాక ప్రసాద్, మట్వేడ కుమార్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు తదితరులు ఆపల్గొన్నారు.



# జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన తాడిచర్ల విద్యార్థులు

**మల్హార్‌రావు, జూలై 4, ప్రభాతవార్త** మండలకేంద్రమైన తాడిచర్ల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు ఆర్‌బిఐ క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో తమ సత్తా చాటారు. ఈమేరకు అఖిల, నవ్య, అక్షితలు బహుమతులను అందుకున్నారు. ఈమేరకు ప్రధానోపాధ్యాయలు వనపర్తి కుమారస్వామి ప్రేత్యకంగా అభినందించారు. పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# హస్తం గూటికి తెలంగాణ ఉద్యమ కెరటం

### రెండు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానం వదిలి ఉండలేక వదలలేక తెలంగాణ ఆత్మ గౌరవానికై తెచ్చిన కారును వదిలి ఇచ్చిన కాంగ్రెస్ గూటికి మొదలైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ వ్యూహం

**వరంగల్ జూలై 4 ప్రభాతవార్త:**
తెలంగాణ ఆత్మ గౌరవానికై ప్రాణాలు సైతం పనంగా బెట్టి కొట్లాడి తెచ్చుకున్న బంగారు తెలంగాణలో ఇమడలేక ఉండలేక టిఆర్ఎస్ పార్టీని వదలేక వదులుతున్నారు తెలంగాణ ఉద్యమ కారులు. సుమారు ఇరువై ఏండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసిని ఓ ధళిత నాయకునికి బంగారు తెలంగాణలో దక్కిన అరుదైన గౌరవం. అవమానాలతో ఆశాబంగాలతో ఉద్యమంలో ఆంధ్రులపై కదం తొక్కిన మన్నెం వీరుడు స్వరాష్ట్రంలో స్వంతవాల్లపై ఓడిపోయి చివరికి

**తెలంగాణ తెచ్చిన పార్టీనీ వదిలి తెలంగాణ ఇచ్చిన పార్టీని చేరుకున్నాడు. ఆత్మగౌరవం చంపుకోలేక:**
తెలంగాణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి తెచ్చుకున్న బంగారు తెలంగాణలో కనీసం ఆత్మగౌరవాన్ని కాపాడుకోడానికి కాంగ్రెస్ గూటికి చేరుకున్నానని వరంగల్ ఉద్యమ కెరటం బత్తుల కుమార్ తన మనుసులోని ఆవేదనను చెప్పారు. తెచ్చిన టిఆర్ఎస్ కుంటే ఇచ్చిన కాంగ్రెస్సే సరైన రాజకీయ వేదికిగా భావించి అన్నా అంటే నేను ఉన్నాను అనే ఆత్మీయ నేస్తం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సమక్షంలో మంగళవారం సమారు వంద మంది అనుచరులతో హస్తం గూటికి చేరుకున్నట్లు తెలిపారు. 2001లో వరంగల్ జిల్లాలో తొలిసారి ప్రారంభించిన కెసిఆర్ పెట్టిన సభలో జాయిన్ అయ్యి ఇప్పటి వరకు టిఆర్ఎస్‌లో కొనసాగాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి తెలంగాణ వచ్చాక కూడా అదే అవమానాలను పడాల్సి వచ్చిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఉద్యమాల పురిటి గడ్డ వరంగల్‌లో ఆంధ్రుల పెత్తానాన్ని తరిమి కొట్టిన నాలాంఇ సీనియర్ ఉద్యమ నాయకులకు స్వరాష్ట్రంలో అవమానాలే మిగిలాయని అన్నారు. నాలాగే వరంగల్‌లో సీనియర్ ఉద్యమ కారులు కార్పోరేటర్లు సైతం మనోవేధనకు గురౌతున్నారని వారు కూడా త్వరలో టిఆర్ఎస్‌ను వదలబోతున్నారని తెలిపారు.

**కొండా వ్యూహం స్టార్ట్:**
వరంగల్ తూర్పులో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు రాజకీయ వ్యూహం మొదలైందని అధికార పార్టీలో కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. గత నెల రోజులనుండి కొండా మురళీధర్ రావు ప్రెస్‌మీట్‌లో హెచ్చరిస్తూనే మాసం తిరగకముందే అధికార పార్టీనుండి వరంగల్ జిల్లాలో ఉద్యమానికి పునాది రాయిలాంటి నాయకున్ని వేరుచేసి చేర్చుకుని మొదటి అడుగు వేశాడని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఘటనతో వరంగల్ తూర్పు అదికార పార్టీ ఓ సీనియర్ ధళిత ఉద్యమ నాయకున్ని కోల్పోయాడనండలో సంధేహం లేదు. ఇలాంటి ఘటనలు పునారావృత్తం అయితే వరంగల్ తూర్పు అధికార పార్టీకి గడ్డుకాలం మొదలైనట్టేనని స్వంత పార్టీలోని కొందరు నాయకులు చర్చించు కుంటున్నారు.





## ఓటమెరగని ప్రజా నాయకుడు ఎర్రబెల్లి దయన్న

### ఘనంగా వరంగల్ చౌరస్తాలో జన్మదిన వేడుకలు
### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి



**వరంగల్ జూలై 4 ప్రభాతవార్త:**
వరంగల్ తూర్పు చౌరస్తాలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ షాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యకర్తలు నాయకుల సమక్షంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపి వంద మంది పేదలకు స్టీల్ వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా రాజనాల శ్రీహరి మాట్లాడుతూ పార్టీ ఏదైనా రాజకీయంలో అలుపెరగని నాయకుడు ఓటమెరగని యోదుడు ఎర్రెబెల్లి దయన్న అని అన్నారు. అన్నివర్గాల నాయకులతో కార్యకర్తలతో పార్టీలకు అతీతంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజల అభిమానాలు అందుకునే ఏకైక నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, గంగసాని కృష్ణారెడ్డి, తాహెర్, పోలెపాక ప్రసాద్, మల్వాడ కుమార్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

**ఎల్కతుర్తి జూలై 4 ప్రభాతవార్త:**
బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హుస్నాబాద్ మాజి ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ అన్నారు. గడపగడప కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ఇంద్రనగర్ లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల గూర్చి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొస్తే పేద ప్రజల కలల సాకారం అవుతుందని అన్నారు. ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పింఛన్ రూ.5000 ఇస్తామని, అధికారం లోకి వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తి చేస్తామని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని, భూమి ఉన్న రైతులత పాటు కౌలు రైతులకు ఎకరానికి 15 వేల సాయం, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేల సాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజీ, రాజేశ్వరరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకతర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**నెక్కొండ, జులై 4, ప్రభాతవార్త**
నిత్యం రెక్కలనే శ్రమగా పెట్టి జీవనం కొనసాగిస్తున్న వ్యవసాయ కూలీలకు ఎన్నో పోరాటాలు చేసి కొట్లాడి ఉపాధిహామి పథకాన్ని తీసువస్తే దాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దశల వారి అంక్షలతో ఉపాధిహామి పథకాన్ని ఎత్తివేసే కుట్ర పన్నుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేష్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో కానుగుల దేవపాల అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అక్కపెల్లి రమేష్ మాట్లాడుతూ ఉపాధిహామీకి తూట్లు పొడుస్తూ కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేసేందుకు ఉపాధి హామిపథకాన్ని ఎత్తివేసే ప్రక్రియలో భాగంగా ఆన్లైన్ సిస్టమ్ ద్వారా అనేక రకాలైన ఇబ్బందులు పెడుతూ రోజువారీ కూలీ వేతనాలు అతి తక్కువ వేతనాలతో కూలీలను నానా ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ ఎత్తివేసి వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు ఉపాధి కల్పిస్తూ పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారి వేతనం 600 కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కందిక చెన్నకేశవులు, ముడుసు నరసింహస్వామి, సింగం వెంకటలక్ష్మి, దబ్బెట వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘణంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ జన్మదిన వేడుకలు



**వరంగల్ జూలై 4 ప్రభాతవార్త:**
బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ జన్మదిన వేడుకలు మండల కేంద్రం వేలేరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కాత్రేవుల రాజు యాదవ్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వేన్నం సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాజమౌళి, కూరపాటి శ్రీనివాస్, సీత సంపత్, మండల ఉపాధ్యక్షులు దొంతు లక్ష్మినారుయణ, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కిర్తి సురేష్, మండల సీనియర్ నాయకులు జక్కిరెడ్డి మలిరెడ్డి, గిరిజన మండల అధ్యక్షులు లకావత్ రవి, బిజెవైఎం మండల అధ్యక్షులు మాలోతు రాజు, మురావత్ రాజు అదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లను ఒప్పుకోపోతే సమ్మె చేస్తాం

### ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిన కారోబార్స్



**ఎల్కతుర్తి జూలై 4 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో స్థానిక ఎంపిడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున కారోబార్స్ మంగళవారం ఎంపిడివో తూర్పాటి సునీతకు గ్రామ సంచాయితీల కార్మికులు డిమాండ్ నోట్‌ను అందించారు. ఈ సంధర్బంగా కారోబార్ సంఘం అధ్యక్షులు కుడితాడి రవిందర్ మాట్లాడుతూ జాక్ పిలుపు మేరకు జీవో నంబర్ 60 ప్రకారం పిఆర్సీలో మినిమం 15వేల నుండి19500 చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా ప్రమోట్ చేయాలని స్థానికి ఎంపిడివోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కారోబార్స్ గూడెల్లి లక్ష్మన్, సునిల్ కుమారస్వామి, వివిధ గ్రామాల కారోభార్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజస్వామి దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
చరిత్రకు నిలయమైన వరంగల్ నగర నడి మధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభూగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుడైన శ్రీగోవింద రాజస్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకరా మహోత్సవం గురువారం సాయంత్రం 5గంటలకు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి ఈవోపై రత్నాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్, మున్సిపల్ కమీషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా, స్థానిక డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్‌తో పాటు దేవాదాయ ధర్మదాయ శాఖ వరంగల్ డిప్యూటి కమీషనర్ టి.శ్రీకాంతరావు, అసిస్టెంట్ కమీషనర్ రామల సునిత, గోవిందరాజస్వామి, దేవాలయ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ వై.రత్నాకర్‌రెడ్డి, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ జి.సంజీవరెడ్డి విచ్చేయనున్నారని వారు తెలిపారు. ఈ మహోత్సవానికి ప్రజాప్రతినిధులు, నగర ప్రజలు, భక్తులు విచ్చేసి విజయవంతం చేయవలిసిందిగా కోరారు.

# హరిత హోటల్ నిర్మాణానికి స్థల పరిశీలనచేసిన కలెక్టర్



పాలకుర్తి, జూలై 4 ప్రభాతవార్త : తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారక పార్కుతోపాటు హరితహోటల్ నిర్మాణానికి జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మంగళవారం స్థల పరిశీలన చేశారు. మండలంలోని లక్ష్మీనారాయణపురం శివారులోని మారెమ్మ బోడుపై హరితహోటల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేశారు. 25కోట్ల రూపాయల నిధులతో హరితహోటల్ 20లక్షల రూపాయలతో ఐలమ్మ స్మారక పార్కులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక శ్రద్ధచూపెడుతున్నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా మండలంలోని తొర్రూరు గ్రామంలో హరితహారంలో నాటినటువంటి మొక్కలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత రెండుమూడు సంవత్సరాలలో హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటినటువంటి అవెన్యూ ప్లాంటేషన్, మల్టీలేయర్ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా మొక్కలు బతికిన శాతం 95శాతం ఉండడంతో అధికారులను అభినందించారు. జిల్లాలో నాటి నటువంటి ఎవెన్యూ అండ్ ఎంఎల్‌పిపి ప్లాంటేషన్‌లో 95శాతం మొక్కలు బతికి ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి ఎంపీడీవో అశోక్‌కుమార్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ నాగేశ్వర్, పంచాయతీ కార్యదర్శి మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగసమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



జనగామ, జూలై 4 ప్రభాతవార్త : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంను వేయి మంది విద్యార్థులతో మంగళవారం ముట్టడించి ధర్నాచేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఉస్మానియా రీసెర్చ్ కాలర్ ప్రవీణ్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసి తమ రాజకీయ పబ్బం గడుపుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని, తెలంగాణలో సుమారు 596, మండలానికి 578 విద్యాధికారులు లేరంటే తెలంగాణలో విద్య ఎంత ధ్వంసమైందో దీన్నిబట్టి అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో 6800 ప్రాథమిక పాఠశాలలకు ఒకే టీచర్‌తో ఆ యొక్కపాఠశాలలు నడుస్తున్నా యంటే ప్రభుత్వ పాఠశాలలపై కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఎంతో కనబుడుతుందన్నారు. రాష్ట్రంలో 8624పాఠశాలలను పునః ప్రారంభించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్ పై ఆధారపడి చదువుతున్నారని అన్నారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న 5300కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్‌లోనాణ్యమైన భోజనం పెట్టి పక్కా భవనాలను సంక్షేమ హాస్టల్స్ కు పక్కాభవనాలు నిర్మించాలని ఏబీవీపీ డిమాండ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పొన్నాల రమేష్, నరేష్, వంశీ, నరేష్, కార్తిక్, కరుణాకర్, అరవింద్, నవీన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు

పాలకుర్తి, జూలై 4 ప్రభాతవార్త : రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా మంగళవారం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో కేక్ కట్‌చేసి ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా దివ్యాంగుల దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో మహాలక్ష్మీ డెకరేషన్ టెంట్ హౌస్ ఆవరణలో దయన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, దయన్న దివ్యాంగుల సేవాసమితి టీఆర్‌వీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, నియోజకవర్గం అధ్యక్షుడు శీల అంజయ్య, నాయకులు వెంకన్న, స్వామి, సంధ్యారాణి, రెడ్యానాయకన, మహాలక్ష్మీ డెకరేషన్స్ అధినేత రేపాల సారంగపాణి, రేపాల అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కల్నల్ మాచర్ల భిక్షపతికి ఘనసన్మానం



రఘునాథపల్లి, జూలై 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సమైఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి ముదిరాజ్‌ను శాలువాకప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మంగళవారం మండలంలోని మండేలగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, గ్రామసర్పంచ్ ఉత్తెపు ఉమారాణి సత్యనారాయణ అధ్యక్షతన కల్నల్ భిక్షపతికి సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ సైనికుల తెలంగాణ రాష్ట్ర సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కల్నల్ భిక్షపతి మాట్లాడుతూ ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా ఎదగాలని అన్నారు. ప్రతీ కుటుంబంలో విద్యావంతులైన డాక్టర్‌గా, ఇంజనీర్‌లుగా ఉన్నతచదువులు చదివి ముదిరాజ్ జాతికి పేరు తీసుకరావాలని కోరారు. పేదరికం నిర్మూలించడానికి ఒక విద్య ద్వారానే ప్రపంచాన్ని శాసించే శక్తి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించి ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో కట్ల సదానందం, పిట్టల సురేష్, పిట్టల సత్యం, నీల కృష్ణమూరినత, ద్యాగల ఎల్లయ్య, పిట్టల భిక్షపతి, ముప్పిడి సాంబ, చింతకాయల శేఖర్ దేగల కుమార్, పిట్టల రజనీకాంత్, ఉడుత భిక్షపతి, దేగల దేవేంద్ర, చింతకాయల లలిత, మమత తదితరులు పాల్గొన్నారు.

# మండలాలకు మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకం



పాలకుర్తి, జూలై 4 ప్రభాతవార్త : పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల ప్రకారం కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా వడ్లకొండ తార, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బండిపెల్లి మణెమ్మ, అందె శ్రీవర్ణ, బోగాల మాలతిలను నియమిస్తూ నియామక పత్రాలు జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర నియమించడతో మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు నియామక పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో తమకు పదవులు కేటాయించినందుకు పార్టీ అభివృద్ధి కోసం మహిళల సంక్షేమం కోసం తమవంతుకృషి చేస్తామని వారు తెలిపారు. తమ నియామకానికి కృషిచేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నూతన ఆవిష్కరణలకు ఆహ్వానం..

**- అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమంలో గ్రామస్థాయిలో ఉన్న నూతన ఆవిష్కరణలకు ఆహ్వానం పలుకుతున్నట్లు అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నూతన ఆవిష్కరణలను వెలికితీసి జిల్లాస్థాయిలో ఆగస్టు 15వ తేదీన ప్రదర్శించి వారి నైపుణ్యానికి పదును పెట్టె విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

**పంపించాల్సిన వివరాలు..**

ఇన్నోవేటర్ పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, జిల్లా, ఇన్నోవేషన్‌పేరు, ఇన్నోవేషన్ గురించి ఆరు వ్యాఖ్యలు, ఇన్నోవేషన్ ఫోటోలు, రెండునిమిషాల వీడియో 9100678543వాట్సప్ నంబర్‌కు మీ ఆవిష్కరణలు పంపించాల్సిందిగా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ కోరారు. అదేవిధగా ఆవిష్కరణలకు పంపించేందుకు చివరి తేదీ 2023, ఆగస్టు 5లోగా పంపించాల్సిందిగా సూచించారు. ఈ నూతన ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ, మెకానిక్, వ్యాపార, గృహిణులు, వివిధ వర్గాల ప్రజలు వారివారి ఇన్నోవేషన్‌ను ప్రదర్శించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ దుర్గారావు, డీపీవో రంగాచారి, జిల్లా టూరిజం అధికారి గోపాలరావు, డీఈవో కె.రాము, డీపీఆర్వో రాజేంద్రప్రసాద్, జిల్లా సైన్స్ అధికారిణి గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు-మనబడి పనుల పురోగతిపై టెలీకాన్ఫరెన్స్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మన ఊరు-మనబడి పనుల పురోగతిపై హైదరాబాద్ నుంచి పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ దేవసేన, జిల్లా కలెక్టర్‌తో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో 176పాఠశాలలో మన ఊరు మనబడి పనులను ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికే 30 ప్రారంభోత్సవాలు జరిగాయని, 13ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, 32పాఠశాలలు పెయింటింగ్ వేయుటకు సిద్ధంగా ఉన్నాయని, ఈ మాసంలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని మిగతా పాఠశాలల పనులు వేగంగా పూర్తి చేయుటకు ఎప్పటికప్పుడు ఇంజనీరింగ్, సంబంధిత సిబ్బందితో సమావేశాలు తనిఖీలు చేయడం జరుగుతుందని, సాధ్యమైనంత త్వరగా జిల్లాలో మన ఊరు మనబడి పనులను పూర్తి చేస్తామని ముఖ్యకార్యదర్శి వాకాటి కరుణకు ఆయన వివరించారు. ఈ టెలీకాన్ఫరెన్స్ జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఇన్‌చార్జి ఆర్డీవో ఏకె.మన్సూరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# దొడ్డికొమురయ్య పోరాటస్ఫూర్తిని భావితరాలకు తెలియచేయాలి

బచ్చన్నపేట, జూలై 4 ప్రభాతవార్త : తెలంగాణ పోరాట యోధుడు దొడ్డికొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం రైతుబంధుజిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డికొమురయ్య పోరాటస్ఫూర్తిని భావితరాలకు తెలియచేయాలని, దొడ్డికొమురయ్య పోరాట స్ఫూర్తిని కొనియాడారు. అదేవిధంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో కురుమసంఘం అధ్యక్షులు జంగిటి సిద్దులు ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు బొడిగం చంద్రారెడ్డి, గ్రామసర్పంచ్ తాతిరెడ్డి భవాని, మండల సర్పంచ్ వద్దేపల్లి మల్లారెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, కర్ణాల వేణు, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, వద్దేపల్లి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామికి బంగారునేత్రాన్ని సమర్పించిన భక్తుడు



పాలకుర్తి, జూలై 4 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శ్రీఆంజనేయస్వామికి మంగళవారం ఒక భక్తుడు బంగారు నేత్రం సమర్పించినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. తొర్రూరు మండలకేంద్రానికి చెందిన తుమ్మనపల్లి ఏకాంతచారి-భాగ్యమ్మ దంపతులు ఆంజనేయస్వామికి మిశ్రమ బంగారం 5,250మిల్లి గ్రాములు (రూ.33వేలు విలువైన) బంగారునేత్రంను ఆలయ చైర్మన్ రామచంద్రయ్యశర్మ సమక్షంలో అందచేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో దొడ్డికొమురయ్య వర్ధంతి వేడుకలు



పాలకుర్తి, జూలై 4 ప్రభాతవార్త : భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన దొడ్డికొమురయ్య వర్ధంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో దొడ్డికొమురయ్య చిత్రపటానికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న, మదార్, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, బెల్లిసంపత్, పనికర రాజు, బచ్చు శ్రీలత, చెరుపల్లి కుమార్, ఒగ్గుల లక్ష్మణ్, నాయకులు ఏనుగుతాల వెంకన్న, సమ్మయ్య, పెద్దాపురం, తోటరాజు, గాదెపాక కుమార్, కత్తుల అశోక్, రాజు, నర్సయ్య, కొల్లాపూరి పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ సాంకేతిక విద్యాలయంకు ఎంపికైన విద్యార్థిని బూసరాజు ప్రియ



బచ్చన్నపేట, జూలై 4 ప్రభాతవార్త : తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన మండలం లోని బండనాగారం గ్రామానికిచెందిన బూసరాజు ప్రియ బాసరలోని రాజీవ్‌గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయంకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ క్రిష్ణవేణి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పూర్తిచేసిన ప్రియ బాసరకు ఎంపిక కావడంపట్ల పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ క్రిష్ణవేణి సహా ఉపాధ్యాయ బృందం అభినందించారు. అదేవిధంగా పాఠశాల పేరును నిలబెట్టిన ప్రియకు ఎస్ఎంసీ చైర్మన్ గొల్లపల్లి బాపురెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా దొడ్డికొమురయ్య వర్ధంతి వేడుకలు



రఘునాథపల్లి, జూలై 4 ప్రభాతవార్త : మండలకేంద్రంలో కురుమ సంఘం భవనంలో రఘునాథపల్లి ఎంపీటీసీ పేర్నె ఉషారవి కురుమ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డికొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై దొడ్డికొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించాలని, జనగామ జిల్లా దొడ్డికొమురయ్య జిల్లా నామకరణం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, మల్ల యాకయ్య, దేవర యాకయ్య, దేవర అబ్బసాయిలు, శ్రీశైలం, రాజయ్య, జంపయ్య రాములు, బీరయ్య, కుమార్, రమేష్, లెనిన్, శంకరయ్య, నాగేష్, కార్తిక్, అనిల్, నర్సయ్య, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## ధర్నాలు, నిరసనలతో మున్సిపల్ సర్వసభ్య సమావేశం



జనగామ టౌన్, జూలై 4 ప్రభాతవార్త : జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం మంగళవారం దశాబ్ది ఉత్సవాల పేరిట దుర్వినియోగం చేసిన ప్రజల సొమ్ముపై అదేవిధంగా ప్లాంటేషన్ హరితహారం పేరుపై, టెండర్ పనుల బిల్లుల ఆలస్యంపై ధర్నాలు, నిరసనలతో జరిగింది. జనగామ మున్సిపల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ ఎండి.సమద్ మాట్లాడుతూ ప్లాంటేషన్, హరితహారం పేరుమీద డబ్బులు ఖర్చు చేస్తున్నారు గానీ సరైన వినియోగం జరగడం లేదని తెలిపారు. ఈసందర్భంగా గతంలో టెండర్ అయినా పనులు బిల్లుల ఆలస్యం వలన కాంట్రాక్టర్లు పనిచేయడం లేదని, వెంటనే పనులు చేపట్టాలన్నారు. కౌన్సిలర్ పాండు మాట్లాడుతూ తమ వార్డులో టెండర్ అయిన పనులు ఎందుకు జరగడం లేదని, కమిషన్ల కోసం కాంట్రాక్టర్‌ను ఇబ్బందిపెడుతున్నారని, అందుకే పనిచేయడం లేదని, వేరే వారి పని చేసి నా వార్డులో ఎందుకు చేయడం లేదని నిలదీశారు. బీజేపీ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలు కట్టిన టాక్స్‌ను పదిలక్షల రూపాయలు దుర్వినియోగం చేసి మరలా ఈ ఎజెండాలో డబ్బు సరిపోలేదని మళ్లీ బిల్లులు పెట్టడం ప్రజల డబ్బులు వృధా చేయడమేనని అన్నారు. ఎజెండాలోని అంశాలు పెట్టే టప్పుడు దానికి సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో ఉండాలని, పూర్తి సమాచారం ఇవ్వకుండా ఎజెండాలోని అంశాలు చేరుస్తున్నారని, అదేవిధంగా గతంలో మంజూరైన టెండర్లయినా కూడా పనులు కావడంలేదని వెంటనే కాంట్రాక్టర్ పిలిపించి పనులు జరిగేటట్టు చూడాలని అన్నారు. రాబోయేది వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం టెండర్‌బిల్లుల ఆలస్యం వలన కాంట్రాక్టు పనిచేయడం లేదనే వెంటనే పనులు చేపట్టాలని పోడియం వద్ద కౌన్సిలర్లు మహంకాళి హరిశ్చంద్రగుప్తా, ఎండి.సమద్, పాండు, బండపద్మ, అనిత, చంద్రకళ, పేర్నిస్వరూప, పాక రమ, గుర్రం భారతి ధర్నా చేపట్టి నిరసన వ్యక్తంచేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె.రజిత, డి.చంద్రమౌళి, కౌన్సిలర్లు రామచందర్, ఉడుగుల శ్రీలత, తాళ్ల సురేష్‌రెడ్డి, ప్రేమలతారెడ్డి, చందర్, కర్రె శ్రీనివాస్, బాల్దెకమలమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డకొమురయ్య వర్ధంతి

జఫర్‌గడ్, జూలై 4 ప్రభాతవార్త : జఫర్‌గడ్ మండలకేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి దొడ్డి కొమురయ్యను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లతీగల శ్రీను, ఎస్కే ఇక్బాల్, బంగారు చిరంజీవి, మంచాల భిక్షపతి, బుచ్చిరాములు, కోలసోమన్న, కొమురయ్య, పిన్నింటి సమ్మయ్య పాల్గొన్నారు.



## మంత్రి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా ప్రత్యేకపూజలు

చిల్పూర్, జూలై 4 ప్రభాతవార్త : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా చిల్పూర్ మండలంలోని శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ప్రత్యేకపూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ఉపాధ్యక్షులు వెలుపల గట్టయ్య, మార్కెట్ డైరెక్టర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ ఆలయ కమిటీ సభ్యులు, ఎడవెల్లి దయాకర్, పల్లగుట్ట ఉప సర్పంచ్ బత్తిని శ్రీను, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, పాల్గొన్నారు.



## హంతకులను కాపాడే ప్రయత్నం మానుకోవాలి

బచ్చన్నపేట, జూలై 4 ప్రభాతవార్త : రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను హత్య చేయించిన పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు గట్టు మల్లేశంను కాపాడే ప్రయత్నాన్ని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మానుకోవాలని రామకృష్ణయ్య కుమారుడు అశోక్ హితవుపలికారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి హత్యకుగురైతే ఫోన్‌లో పరామర్శించిన పొన్నాల మీ ఇంటికి వస్తా అన్నాడుకానీ ఇంతవరకు వచ్చి కనీసం పరామర్శించలేదన్నారు. గ్రామసర్పంచ్ భర్త గట్టు మల్లేశం ప్రధాన నిందితుడు కావడంతో ఆయనను రిమాండ్‌కు పంపారని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి తప్పుడు సమాచారంతో పొన్నాల లక్ష్మయ్య హంతకుడు అయిన మల్లేశంను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని అవి ఇప్పటికైనా మానుకోవాలన్నారు. అదేవిధంగా తమ కుటుంబానికి సహాయం చేయాలని ఆయన కోరారు.

**– రామకృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరి రిమాండ్..:**

మండలంలోని పోచన్నపేటకు చెందిన రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన బచ్చన్నపేటలో నర్మెట సీఐ నాగబాబుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రామకృష్ణయ్యను చంపడానికి వేసిన పథకంలో కుట్ర పన్ని హత్యకు సహకారం అందించిన గోపాల్‌నగర్‌కు చెందిన పస్తం ధర్మయ్య, పస్తం జగన్నాథంలను సోమవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించినట్లు వెల్లడించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## దొడ్డి కోమురయ్య వర్ధంతి వేడుకలు

భూపాలపల్లి, జూలై04, (ప్రభాతవార్త



సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కోమురయ్య 77 వర్ధంతి వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అర్బన్ పార్టీ ఉపాధ్యక్షుడు, కురుమ సంఘం జిల్లా నాయకులు కోరే సుధాకర్ నిర్వహించటం జరిగింది. తెలంగాణలోని కడవెండి గ్రామానికి చెందిన దొడ్డి కోమురయ్య సాయుధ పోరాటంలో వీరమరణం చేందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు చేపూరి ఒదెలు, నీలం రమేష్, ఇండ్ల రవి, కడారి నవీన్, ఉడుల మల్లయ్య, మల్లన్న, సామల మదుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, తోట ఒదెలు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో దిడ్డి కోమురయ్య వర్ధంతి వేడుకలు

భూపాలపల్లి, జూలై04, (ప్రభాతవార్త



సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కోమురయ్య 77 వర్ధంతి వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రామిక భవనంలో నిర్వహించటం జరిగింది. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని కడవెండి గ్రామానికి చెందిన దొడ్డి కోమురయ్య సాయుధ పోరాటంలో వీరమరణం చేందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు వెలిశెట్టి రాజయ్య, నకినాల మల్లయ్య, మేకల మహేందర్, రాజయ్య, శ్రీనివాసరెడ్డి, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు వారధిగా నిలవాలి

భూపాలపల్లి, జూలై04, (ప్రభాతవార్త



ప్రజల సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు వారధిగా నిలవాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి అధ్యక్షతన జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించగా కలెక్టర్ భవేశమిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రైతులకు ఇంకా కొన్ని గ్రామాల్లో రైతు భీమా చేసుకోవటంలో జాప్యం జరుగుతుందని, ఈ విషయంలో సంబందిత శాఖ అధికారులు ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆయిల్ ఫాం పంటలను అనుకున్న స్థాయిలో రైతులు వేయటం లేదని, రైతుబందు కమిటీలతో పంటలను వేయటం కోసం చర్యలు చేపట్టాలని కోరారు.

## నర్సరీని తనిఖీ చేసిన ఎంపిడిఓ శంకర్ నాయక్

మహాముత్తారం, జూలై 4, (ప్రభాతవార్త



మడంలంలోని ములుగుపల్లి జిపి పరిధిలో గల నర్సరీని మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్-1ను తనిఖీ చేసి పోషకాహారంపై అవగాహన కల్పించి గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో యంపిడిఓ శంకర్ నాయక్, యంపిఓ, ఈసీ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, టిఏ, ఎఫ్ఏ, మేట్లు పాల్గొన్నారు.

## అధికార ప్రతినిధిగా బొడ్డు రాజబాపు

కాటారం, జూలై 4, (ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా బొడ్డు రాజబాపును బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ ఆధ్వర్యంలో బొడ్డు రాజబాపును నియమించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండగోర్ల వెంకటస్వామి, కుడుదుల రాజబాపు, ఉప్పు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు మేము సైతం

కాటారం, జూలై 4, (ప్రభాతవార్త



నేరాల నియంత్రణ కోసం మేముసైతం అంటూ కాటారం ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ తరపున వారి వంతుగా సీసీ కెమెరాల ఏర్పాటుకు చేయూతగా రూ.30వేలను కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావుకు అందజేశారు. ఈకార్యక్రమంలో కాటారం ఎస్ఐ-2 తమాషా రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గట్టు సమ్మయ్య, అల్లాడి చంద్రమౌళి, జక్కుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సదరన్ క్యాంపు

చిట్యాల, జూలై 4, (ప్రభాతవార్త



మండలకేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో నిర్వహించిన సదరన్ క్యాంపు ప్రశాంతంగా ముగిసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 74మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్, బిపిఎం రవిలు తెలిపారు. క్యాంపులో వైద్యులు చందు నాయక్, రాజు నాయక్, అభిషేక్, విజయ, పిఏఎంలు మంజుల, ప్రకాష్, తిరుపతి, శ్రీనివాస్, రాజయ్య, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

కాటారం, జూలై 4, (ప్రభాతవార్త



మండలంలోని మద్దులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 31మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ ఛాలెంజ్ 2023పిలుపు మేరకు స్కూల్ బ్యాగ్‌లను అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్, సిఆర్‌పిఎఫ్ జవాన్ మనోహర్, సర్పంచ్ గుండెపు రమేష్, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, స్వచ్ఛంధ సేవా వ్యక్తులు కొట్టె సతీష్, సుమన్, బాలరాజు, తిరుపతి, రాజశేఖర్, దుర్గారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించాలి

**-ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి**

చిట్యాల, జూలై 4, (ప్రభాతవార్త



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం జరిగింది. సమావేశానికి ముందు ఎంపిటీసీ సభ్యుల పదవి కాలం నాటుగేండ్లు పూర్తయిన సందర్భంగా ఎంపిపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ సుమన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**-కార్ డ్రైవర్‌పై కేసు నమోదు**

చిట్యాల, జూలై 4, (ప్రభాతవార్త

మండలంలోని చల్లగరిగ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ షాఖాన్ తెలిపారు. రేగొండ మండలం పొనగల్లు గ్రామానికి చెందిన అల్లా సుధాకర్, లావణ్య దంపతులు ద్విచక్ర వాహనంపై చిట్యాకు వస్తుండగా చల్లగరిగ గ్రామానిక చెందిన బండి సత్యం అనే వ్యక్తి కారుతో ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈప్రమాదంలో సుధాకర్ లావణ్య దంపతులకు తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. చికిత్స నిమిత్తం మండలకేంద్రంలోని సివిల్ అసుపత్రికి తరలించినట్లు చెప్పారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బండి సత్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

## ముమ్మరంగా పోలీసుల వాహన తనిఖీలు

**-పత్రాలు లేని 17వాహనాలకు జరిమాన**

చిట్యాల, జూలై 4, (ప్రభాతవార్త



మండలంలోని వాహన తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు. ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో మండలంలోలని జడల్‌పేట వద్ద మోహరించిన పోలీసులు వాహన తనిఖీలను పెద్ద మొత్తంలో చేపట్టారు. వాహనాలకు సంబంధించిన ధృవ పత్రాలు లేని 17వాహనాలకు జరిమానాలు విధించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈతనిఖీల్లో ఎస్ఐ-2 షాఖాన్, కానిస్టేబుల్ లాల్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కొమురయ్య ఆశయసాధనకై కృషిచేయాలి

మహబూబాబాద్, జూలై4, (ప్రభాతవార్త



తెలంగాణ రైతు సాయుధపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మంగళవారం దొడ్డికొమురయ్య 76వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అక్షరజ్ఞానం, ఆర్థికస్థోమత లేని నిరుపేద రైతు కుటుంబానికి చెందిన దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధపోరాటంలో దొరలు, రజాకార్ల దుర్మార్గాలను ఎదురించి దేశ్‌ముఖ్‌ల ప్రాముఖ్యత పెరిగిపోయిన రోజుల్లో వారిని తరిమేసి పోరాటాలు చేసి అమరుడయ్యాడని కొనియాడారు. ప్రజలందరు చైతన్యవంతులై అతని ఆశయాలను సాధించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు నర్సింహస్వామి, సుధాకర్, బొల్లం అశోక్, రాజుయాదవ్, వెంకన్న, దిలీప్, బాబురావు పాల్గొన్నారు.

## ఏ.ఆర్ డీఎస్పీగా విజయ్‌ప్రతాప్

మహబూబాబాద్, జూలై4, (ప్రభాతవార్త



ఏ.ఆర్ డీఎస్పీగా వై.విజయ్‌ప్రతాప్ బాధ్యతలు స్వీకరించి మంగళవారం జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. 2007బ్యాచ్ ఆర్ఎస్ఐగా విధులలో చేరి గ్రేహౌండ్స్‌లో 6సంవత్సరాలు విధులు నిర్వహించాడు. 2013లో ఆర్ఐగా పదోన్నతి పొంది నల్గొండ, ఆసిఫాబాద్, రోడ్ సెఫ్టీవింగ్‌గా హైద్రాబాద్‌లో విదులు నిర్వహించాడు. డీఎస్పీగా పదోన్నతి పొంది ప్రస్తుతం మహబూబాబాద్‌లో ఏ.ఆర్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించాడు.

## దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది

మరిపెడ, జూలై4, (ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిదని మండల యాదవసంఘం అధ్యక్షుడు బొల్లం నర్సయ్య అన్నారు. మంగళవారం కొమురయ్య 76వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని వీరారంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొడ్డికొమురయ్య త్యాగాలు వెలకట్టలేనివన్నారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చింతల లింగయ్య, నాయకులు సారగొల్ల లింగయ్య, దాసరి పిచ్చయ్య, ఎల్లయ్య, సైదులు, హుస్సేన్, గొగుల సైదులు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిడిపివో బర్త్‌డే వేడుకలు



మహబూబాబాద్, జూలై4, (ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని సిడిపివో కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదర్శి స్నేహబిందు, గౌరవ సలహాదారులు శివకుమారిల ఆధ్వర్యంలో సిడిపివో డెబోరా జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకొని సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్‌లు ఉష, దుర్గ, జ్యోతి, పద్మ, అంగన్వాడి టీచర్‌లు సరస్వతి, అనురాధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షపార్టీల పోరాటంగానే పోడురైతులకు పట్టాలు

గార్ల, జూలై4 (ప్రభాతవార్త:



యేండ్ల తరబడి వామపక్షాలు యేండ్ల తరబడి పోడును సాగుచేసుకుంటు జీవనం సాగిస్తున్న పోడుసాగుదారులకు పట్టాలు ఇవ్వాలని చేసిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం స్పందించి పోడుసాగుదారులకు పట్టాలు పంపిణి జరిగిందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మండల అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక మంగపతిరావు భవన్‌లో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గతంలో పోడుభూములలో ఫారెస్ట్ అధికారులు ట్రంచ్ వేస్తున్న క్రమంలో వామపక్షాలు అడ్డుపడి ట్రంచ్‌పనులను ఆపడం జరిగిందని గుర్తుచేశారు. పోడుసాగుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలని అనేకదఫాలుగా పోరాటాలు చేసి వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి పట్టాలు అందించడం సంతోషకరమని, పట్టాలు రాని మిగిలిన పోడుసాగుదారులకు సైతం హక్కుపత్రాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు జి.సక్రు, ధనియాకుల రామారావు, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎం.గిరి ప్రసాద్, జంపాల వెంకన్న, ఇమ్మడి గోవిందు, అజ్మీర వెంకన్న, గౌనిభద్రయ్య, తదితరులున్నారు.

## మెరుగైన విద్యను సద్వినియోగం చేసుకోవాలి



గార్ల, జూలై4 (ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మెరుగైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని సొంతం మండలం ఇంధిరానగర్ గ్రామానికి చెందిన శంషాబాద్ ఏయిర్‌పోర్టులో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న గంగావత్ వెంకన్న విద్యార్థులకు సూచించారు. మండల పరిధి ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ, 9వ, 10వ తరగతులకు డిజిటల్ తరగతులకు ఇంటర్‌నెట్ విద్యకు వైఫై ఖర్చుల నిమిత్తం ఆయన 5వేల రూపాయలను పాఠశాల ప్రధానోపాద్యాయులు రంగా వెంకట్రావ్, ఉపాధ్యాయుల సమక్షంలో విరాళంగా అందించారు. ఈసందర్భంగా డిజిటల్ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను నెరవేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరుకుంటు పలు విధాలుగా ఆర్ధికంగా సహకరిస్తు వారిని ప్రోత్స హిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులు వెంకట్రావ్ దాత గంగావత్ వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్. వెంకట్రావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## నేడు మండలస్థాయి స్పోర్ట్స్‌స్కూల్ అడ్మిషన్ల ఎంపిక

గార్ల, జూలై4 (ప్రభాతవార్త:

ఈనెల 5న మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గార్ల మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కోరకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆసక్తిగల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి భూక్య. పూల్‌చంద్ ఒక ప్రకటనలో పెర్కోన్నారు. 01.09.2013 నుండి 31.08.2014 మద్య పుట్టి 3వ తరగతి ఉత్తీర్ణులైన వారు 4వతరగతి ప్రవేశం, 01.09.2012 నుండి 1.08.2013 మద్య పుట్టి 4వ తరగతి ఉత్తీర్ణులైన వారు 5వ తరగతి ప్రవేశం కోరకు ఆసక్తి గల వారు పుట్టిన దృవీకరణ పత్రంను తమవెంట తీసుకొని హాజరు కావాలని ఆయన పెర్కోన్నారు. ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని, 5న ఉదయం 9గం.ల నుండి మద్యాహ్నం 12గం.ల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని పూర్తి వివరాలకు పాఠశాల ప్రధానోపాద్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, పిఈటి శ్రీను,లను సంప్రదించాలని సూచించారు.

## కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభం

తొర్రూరు రూరల్, జూలై4, (ప్రభాతవార్త

కుట్టుమిషన్ శిక్షణతో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తొర్రూరు ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా మండలంలోని అమ్మపురం రైతువేదికలో సెర్ప్, స్త్రీనిధి సంస్థల ఆధ్వర్యంలో మూడవ విడుత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కుట్టుమిషన్ శిక్షణ సౌలభ్యంగాను, ఆదాయమార్గంగాను, కుటుంబ అవసరాలను తీర్చేదిగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీనిధి సహకారంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.5.10కోట్లతో ప్రారంభించారని తెలిపారు. ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని, అందుకు ప్రతి ఒక్కరు పక్కాగా కుట్టుమిషన్ శిక్షణ పొంది నైపుణ్యం సాధించడం గర్వకారణం అన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సంఘంలోని టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని స్పష్టం చేశారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బహుజన రాజ్యస్థాపన కోసం యువత ముందుండాలి



మరిపెడ, జూలై4, (ప్రభాతవార్త

బహుజన రాజ్యస్థాపన కోసం యువత ముందుండాలని, అక్షరం, ఆరోగ్యం, ఆర్ధికం ప్రధాన లక్ష్యం అని బిఎస్పి జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరుశురాములు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఉల్లెపల్లి గ్రామంలో బహుజన సమాజ్‌పార్టీ జనరల్‌బాడి సమావేశం ఎడ్ల లక్ష్మణ్ అధ్యక్షతన జరుగగా ఐనాల పరుశురాములు హాజరై మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తి అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో కేవలం తక్కువ జనాభా కలిగిన బ్రహ్మణులు, రెడ్లు, కమ్మలు, వెలమదొరలు మాత్రమే పదేపదే అధికారాన్ని మార్చిడి చేసుకుంటూ పాలిస్తున్నారని, అధిక జనాభా కలిగిన బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ కులాల పేదలకు ఒరిగిందేమి లేదన్నారు. మళ్లీ అధికార మార్పిడి కోసం రెడ్లు ఏకమవుతున్నారని వారి పాలనను పాతరేయుటకు బహుజనులందరు ఏకం కావాలన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో సబ్బండ జాతులు ఏకమై బహుజన రాజ్యాన్ని స్థాపించుకొని జనాభా ప్రాతిపదికన రాజ్యాధికారాన్ని అనుభవించాలని అన్నారు. అనంతరం బూత్‌స్థాయి కమిటీలను నియమించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బిఎస్పి మండల అధ్యక్షుడు జినుక కృష్ణమూర్తి, నాయకులు నాగరాజుయాదవ్, దుదిమెట్ల లింగన్న, గుమ్మడి శ్రీకాంత్, గొరెంట్ల పూర్ణచందర్, గుండ్ల శ్యాంసుందర్, గణేష్, మహేష్, అప్పారావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా గుర్తించాలి

మరిపెడ, జూలై4, (ప్రభాతవార్త



తెలంగాణ గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్‌లు, బిల్ కలెక్టర్లు, మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 6నుండి రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ సిబ్బంది సమ్మెసైరన్ మోగించనున్నట్లు మరిపెడ మండల పంచాయతీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నేతలు ప్రకటించారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో దన్‌సింగ్‌కు సమ్మె నోటిసు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సమ్మె మండల కార్యదర్శి అలువాల యాదగిరి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50వేల మంది పంచాయతీ సిబ్బంది ఉన్నారని వారు గత అనేక ఏళ్ల నుండి చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సినియర్ గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్‌లను గుర్తించి వారికి అసిస్టెంట్ కార్యదర్శిగా పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిబ్బందికి 15,500 ఇవ్వాలని, కారోబార్‌లకు 19500 కనీస వేతనం కింద చెల్లించాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి గ్రామపంచాయతీ చేసిన కృషి అమోఘం అన్నారు. సమస్యల సాధన కోసం సమ్మెకు వెళ్తున్న సందర్భంలో ప్రజలు మమ్ములను అర్థంచేసుకొని మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నరేష్, గంగుల మహేష్, వేణుగోపాలచారి, ఆర్.వెంకన్న, నగేష్, యాకయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దయాకర్‌రావుతోనే నియోజకవర్గ అభివృద్ధి

తొర్రూరు, జులై 04, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తోనే పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని రేతు సమితి జిల్లా సభ్యుడు రామసహాయం కిషోర్ రెడ్డి, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య లు అన్నారు. మంగళవారం మంత్రి దయాకర్‌రావు జన్మదిన సందర్భంగా తొర్రూరు మున్సిపల్ 3,4,8వ వార్డు కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపన్న, నర్మాటి గజానంద్ ల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ అనంతరం గత 70ఏళ్ల నుండి జరగని అభివృద్ధి మంత్రి దయన్న చేశారని అన్నారు. తొర్రూరు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి దయన్నకే దక్కిందన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, లింగాల వెంకటనారాయణ గౌడ్, బిజ్జాల అనిల్, నర్సయ్య, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, కౌన్సిలర్లు కర్నె నాగజ్యోతి నాగరాజు, గుగులోతు శంకర్, మండలపార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కుర్ర శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ జలీల్, మడిపల్లి, భోజ్యతండ సర్పంచ్‌లు వేల్పుల అంజలి ఐలయ్య, కాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### -మంత్రి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిభిరం

రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా మంగళవారం స్థానిక విశ్రాంతి భవనంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జడ్పిటీసీ మంగళంపల్లి శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం మరొకరికి ప్రాణాదానం చేయడంలాంటిదేనని వారు అన్నారు. రక్తదానంలో మంత్రి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్ని 125 యూనిట్లు సేకరించి రెడ్‌క్రాస్ హనుమకొండ బ్లడ్ బ్యాంక్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోదుడు దొడ్డి కొమరయ్య

నెల్లికుదురు, జూలై 4, ప్రభాతవార్త



సాయుధ పోరాట రైతాంగ యోదుడు, తొలితరం అమరుడు దొడ్డి కొంరయ్య అని గొర్రెల మేఖల పెంపకం దారుల సంఘం జిల్లా సహాయ కారదర్శి మంచాల హరీష్ అన్నారు. గురువారం అసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొంరయ్య 77వ వర్ధంతిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొంరయ్య వర్ధంతి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు ఆకుల రాజు, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాద్యక్షులు బండారు శ్రీరాములు, వెంకన్న, అశోక్, వీరయ్య, సర్వయ్య, కొంరెల్లీ, నాగరాజు, ముఖేష్, మురళి, వెంకటేష్, కెకె యాదవ్, రాంమల్లు, వెంకన్న, పుల్లయ్య, అనీల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగుర్తిలో...

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జిఎంపిఎస్ ఆధ్వర్యంలో గురువారం దొడ్డి కొరయ్య 77వ వర్ధంతిని చిన్ననాగారం పెద్దగొల్ల బొబ్బలి ముత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య, నాయిని వెంకన్న, ఐలయ్య, ఉడుత అనీల్, దేవరాజ్, శ్రీకాంత్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# గుడిసెలను తొలగించడం అమానుషం

నర్సింహులపేట, జూలై 4, ప్రభాతవార్త




జిల్లా కేంద్రంలోని కురవిరొడ్డు శివారులో సర్వే నెంబర్ 251/1లో భూమిలేని నిరుపేదలు గతకొద్ది కాలంగా గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్న పేదల గుడిసెలను తొలగించడం అమానుషం అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకోవడం పేదల హక్కు అన్నారు. అధికార పార్టీలో ఉంటూ బడాబాబులు ప్రభుత్వ భూములను రియల్ ఏస్టేట్లుగా మార్చుతుంటే ప్రభుత్వం వారిని పట్టించుకోదు కానీ, నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే ఏలా కూల్చివేస్తారని, తెలంగాణలో నియంత పాలన కొనసాగుతుందన్నారు.

# విద్యార్థులకు బస్సు పాస్‌లు అందజేత

కోనరావుపేట, ప్రభాతవార్త

కోనరావుపేట మండలం గొల్లపల్లి (వట్టిమల్ల) విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్‌లను అందజేసినట్లు సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ పర్శరాములు తన సొంత డబ్బులు రూ.5 వేలు ఆర్టీసీకి చెల్లించి, 60 మంది విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో వేములవాడ డీపో మేనేజర్ మురళికృష్ణ, హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు వెంకటేశ్, రవీందర్, వీబీఓ మల్లేశ్, మోహన్, అంజి, ఆర్టీసీ పీఆర్వో శ్రీనివాస్‌యాదవ్‌లు ఉన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు, జులై 04, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ తొర్రూరు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పి.రాజయ్య, వెంకటాచారీలు కోరారు. మంగళవారం రాష్ట్రశాఖ పిలుపు మేరకు మంగళవారం సమస్యలపై డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రెండు విడుతల డీఏలను వెంటనే మంజూరు చేయాలని పీఆర్‌సిని ప్రకటించి తాత్కాలిక బృతి ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పెన్షనర్ల కుంటుంబాలకు నగదు రహిత చికిత్స అందించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి టి.నాగేశ్వర్, బి.నారాయణ. టెంకటనారాయణ, బిక్షాజీ, రాములు, పూల్‌సింగ్, సోమయ్య, సాయిలు, చంద్రశేఖర్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ గర్జన విజయవంతం చేయలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

హైదరాబాద్‌లో నిర్వహించే బ్రహ్మ గర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ బ్రహ్మణ సంఘం రాష్ట్ర కోశాధికారి విజయసారధి అన్నారు. మంగళవారం పట్టణంలోని వేంకటేశ్వర అలయంలో బ్రహ్మ గర్జన వాల్‌పోస్టర్‌లను తెలంగాణ బ్రహ్మణ సంఘం రాష్ట్ర కోశాదికారి విజయసారది అవిష్కరించారు.

# తొర్రూరు వార్త

## మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

తొర్రూరు, జులై 04, ప్రభాతవార్త

వరంగల్ నగరంలో ఈ నెల 8న బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోడీ బహిరంగ సభను విజవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమయ్య, లెగ రాంమోహాన్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభను పార్టీ శ్రేణులు నాయకులు, ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పల్లె కుమార్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాంమోహన్ రెడ్డి, కౌన్సిల్లర్ కొలుపుల శంకర్, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు, నాయకులు యాకయ్య, రాజేష్, రాజకుమార్, కాగు నవీన్, విజయకుమార్, చలపతి, రాజు, విస్తారక్, వినోద్‌కుమార్, నవీన్, వినయ్‌శర్మ, యాకన్న, సాయి, మోహాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభం

తొర్రూరు రూరల్, జూలై 4, ప్రభాతవార్త



కుట్టమిషన్ శిక్షణతో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తొర్రూరు ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా మండలంలోని అమ్మపురం రైతువేదికలో సెర్ఫ్, స్త్రీనిధి సంస్థల ఆధ్వర్యంలో మూడవ విడుత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కుట్టుమిషన్ శిక్షణ సౌలభ్యంగాను, ఆదాయమార్గంగాను, కుటుంబ అవసరాలను తీర్చేదిగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీనిధి సహకారంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.5.10కోట్లతో ప్రారంభించారని తెలిపారు. ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని, అందుకు ప్రతి ఒక్కరు పక్కాగా కుట్టుమిషన్ శిక్షణ పొంది నైపుణ్యం సాదించడం గర్వకారణం అన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సంఘంలోని టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని స్పష్టం చేశారు. మహిళలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి ఇట్టే శ్యాంసుందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె అంకూస్, సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపిటిసి భూక్య గణేష్, సర్పంచ్ సోమ్లు, చెట్టుపల్లి ఉమారాణి, ఎపిఎం ఉపేందర్, నాగవాని, కవిత, ఉమారాణి, ఉషారాణి, వెంకటయ్య, శిక్షకురాలు సరస్వతి, వివోఏలు రాధిక, రవీందర్, శిరిష, రజిత, సరస్వతి, శిరీష, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిది సీఎం కేసీఆర్

కోనరావుపేట, ప్రభాతవార్త

పేదల పెన్నిధిగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నాడనీ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన రాయిని అంజలికి రూ.27 వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు సీఎం సహాయ నిధి ద్వారా అదుకుంటారని అన్నారు. అపదలో నిలిచి, పేదలకు అండగా నిలిచే ముఖ్యమంత్రి దేశంలోనే కేసీఆర్ నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, వెంగళ తిరుపతి, భూపతిరెడ్డి, ప్రవీణ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# కాపాడనున్న కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు



**హక్కుపత్రాల పంపిణిలో ఎమ్మెల్యే**

**గూడూరు, జూలై 4, ప్రభాతవార్త**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ఈ సంవత్సరం రైతుల సాగునీటి అవసరాల కొరకు త్వరలో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు వదలనున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. పోడు భూములకు హక్కు పత్రాల పంపిణి కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నఎల్లాపురం, ఏపూరు, మట్టెవాడ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు లేక రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు వదిలేందుకు నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి కాలం చెల్లిపోయిందని, సిఎం కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న క్రమంలో బిఆర్ఎస్‌ను తప్ప ఏ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నారు. విభజన చట్టంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. గిరిజన బిడ్డలు అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల పైచిలుకు ఎకరాలకు హక్కు పత్రాలు మంజూరు కాగా గూడూరు మండలంలో 10431 ఎకరాల పోడుభూములకు హక్కు పత్రాలు మంజూరయ్యాయని, దీని ద్వారా మండలంలోని 4827 కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. హక్కుపత్రాలు ఇవ్వడమే కాకుండా రైతుబంధు, రైతుబీమా కూడా వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ మూడవసారి అధికారం చేపట్టబోతున్నదని, నియోజకవర్గంలో టికెట్ కూడా తనకే వస్తుందని, ఎవరి మాయమాటలు నమ్మవద్దని శంకర్‌నాయక్ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి బానోతు సుజాత, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు డిఎస్‌బాలు, మౌనిక, సంధ్య, రాజు, మోహన్ ఎంపిటిసిలు కవిత, ప్రవల్లిక, మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, శోభన్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, విష్ణు, వెంకటకృష్ణారెడ్డి, లక్ష్మణ్‌రావు, సురేందర్, సంపత్‌రావు, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.




# గ్రూపులను ప్రోత్సహిస్తే పార్టీకే నష్టం



**గూడూరు, జూలై 4, ప్రభాతవార్త**

జిల్లా కాంగ్రెస్‌లో గ్రూపులను ప్రోత్సహిస్తే పార్టీకే నష్టమన్న విశయాన్ని డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి గుర్తించాలని కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిలు అన్నారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు ఎవరైనా టికెట్ ఆశించడంలో తప్పులేదని, పార్టీ టికెట్ ఎవరికి లభిస్తే వారిని గెలిపించుకోవడానికి సంఘటితంగా కృషి చేయాలని అన్నారు. అయితే డిసిసి అధ్యక్షుడు ఏకపక్షంగా వ్యవహరిస్తూ డాక్టర్ మురళీనాయక్‌ను ప్రోత్సహించడం సరైందికాదన్నారు. తన వ్యక్తిగత నిర్ణయాలతో స్థానిక నాయకులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కావాలని ఒక్కరినే ప్రోత్సహించడం వల్ల మండలంలో గ్రూపులు తయారవుతున్నాయని, దాని వల్ల తమకేమీ కాదని, పార్టీకే నష్టమని అన్నారు. టికెట్ ఆశిస్తున్న మురళీనాయక్ కూడా ఈ విశయాన్ని గుర్తించి వ్యవహరించాలన్నారు. ఇంతకాలంగా మండలంలో పార్టీని, పార్టీ శ్రేణులను కాపాడుకుంటూ వస్తున్న స్థానిక నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జనగర్జన సభకు తరలివచ్చిన పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేయూత కింద వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు చెల్లించేందుకు నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు చంటి స్వామి, రాసమల్ల యాకయ్య, గోపగాని యాదగిరి, ఎలమందల శ్రీనివాస్, బుర్ర జోగయ్య పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి



**కేసముద్రం, జూలై 4, ప్రభాతవార్త**

పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇస్తామని ఇచ్చిన హామీని సిఎం కెసిఆర్ అక్షరాల అమలు చేసారని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కెసిఆర్ అనేక పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. మండలంలోని భవానిగడ్డతండా, కాట్రపల్లి, బేరువాడ, బోడమచ్చతండా, రంగాపురం, నర్సింహులగూడెం, చెరువుముందుతండా, బేరువాడ, పెద్దమోరి తండా, సర్వాపురంతండా, తాళ్లపూసపల్లి గ్రామాలలో గిరిజన పోడు రైతులకు మంజూరైన హక్కు పత్రాలను మంగళవారం ఆయన పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పోడు భూములకు హక్కుపత్రాలు అందజేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ నజీర్‌అహ్మద్, కార్యదర్శి కమటం శ్రీనివాస్, పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్‌అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపిక



**గూడూరు, జూలై 4, ప్రభాతవార్త**

మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, 'ఒక్కరు మారిన చాలు' ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వాంకుడోతు గోపినాథ్ భారతీయ దళిత సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో ప్రతియేటా అందించే డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. ఈమేరకు ఆ సంస్థ ఎంపిక లేఖను పంపించింది. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ మండలంలోని పాటిమీదితండా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న తాను సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న క్రమంలో ఈ అవార్డుకు ఎంపిక చేసారని, అకాడమీ తన 39వ దళిత జాతీయ సదస్సును డిసెంబర్ 10న న్యూఢిల్లీలో నిర్వహించే సందర్భంగా తనకు అవార్డు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. తాను చేసే సామాజిక కార్యక్రమాలకు ఢిల్లీ స్థాయిలో గుర్తింపు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, అందరి సహకారంతో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపడతామని గోపినాథ్ తెలిపారు.

## చట్ట విరుద్ధ పనులు నిలిపివేయాలి

**గూడూరు, జూలై 4, ప్రభాతవార్త**

ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గూడూరు మండల కేంద్రంలో చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు బానోతు చందులాల్ డిమాండ్ చేసారు. ఎలాంటి అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, బహుళ అంతస్థుల గృహాలు నిర్మిస్తున్నారని, చెరువులలో అక్రమంగా మట్టిని తోడి ఇటుక బట్టీలకు, ప్లాట్లు చదను చేయడానికి ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది అధికారులు ఈ దందాకు సహకరించే విధంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ వ్యవహారాలపై ధృష్టి సారించి చట్టవిరుద్ధంగా, అక్రమంగా చేస్తున్న పనులను నిలిపివేయాలని, సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చందులాల్ అన్నారు.

## కేసముద్రంలో దొడ్డి కొమురయ్య వర్థంతి



**కేసముద్రం, జూలై 4, ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 77వ వర్థంతిని జిఎంపిఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళ వారం కేసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన పోరాట స్ఫూర్తిని గౌరవించాలని జిఎంపిఎస్ మండల అధ్యక్షుడు కన్నెబోయిన రామకృష్ణయాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తండ మహేష్, బట్టమేకల రాజు, కొట్టం అంజయ్య, వేణు, సతీష్ పాల్గొన్నారు.

## ఐఐటి విద్యార్థికి సన్మానం

**కేసముద్రం, జూలై 4, ప్రభాతవార్త**

ఐఐటిలో సీటు సాధించిన తమ పూర్వ విద్యార్థి భూక్య మహేష్‌చంద్రను స్థానిక వివేకవర్థిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకంతంగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐఐటి అడ్వాన్స్ పరీక్షల్లో మహేష్‌చంద్ర 701 ర్యాంకు సాధించి ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి ఐఐటి కళాశాలలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ

-లబ్ధిదారులంతా ఇండ్లు వేసుకోవాలని సూచనలు

-తాడ్వాయి తహసిల్దార్ ఇండ్ల పట్టాల పంపిణీలో కృషి ఎంతో ఉంది

-ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య



**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతంలోని పేద ప్రజలకు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఇండ్ల పట్టాల పంపిణీ కోసం కాలయాపన లేకుండా చేయాలని, దిశానిర్దేశం చేస్తూ ఆయా జిల్లా కలెక్టర్‌లకు సీఎం కేసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య సంబంధిత మండల తహసిల్దార్‌లకు ఆదేశాలు ఇస్తూ పట్టాలు పంపిణీ చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తాడ్వాయి మండలంలోని కాటాపురం, కాల్వపల్లి మేడారం, గ్రామాలలోని నిరుపేదలకు ఇంటిస్థలాలు లేని వాళ్ళకు పట్టాలు మంజూరు చేస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే పట్టాదారులకు మేడారంలో లబ్ధిదారులను పిలిపించి ఇండ్ల పట్టాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. తాడ్వాయి తహసిల్దార్ ఈ ఇండ్ల విషయంలో కృషి ఎంతో ఉందని జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య తెలిపారు. అధికారుల సేవలను లబ్ధిదారులు కూడా వినియోగించుకొని వారికి కేటాయించిన ఇండ్ల స్థలాల్లో ఇండ్లు నిర్మించుకుని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఏఆర్ఐ సునీల్‌కుమార్, ఆర్.ఐ సాంబయ్య, వీఆర్ఏ చాయిరి శ్రీనివాస్, కాటాపురం సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ, వార్డుమెంబర్‌లు మాజీ మండల ప్రెసిడెంట్ దిద్దిమోహన్‌రావు, సీనియర్ నాయకులు సయ్యద్‌హుస్సేన్, బందెల తిరుపతి, మద్దూరి ఆదినారాయణ, రంగు సత్యం, మండల కో.ఆప్షన్ మెంబర్ దిలావర్‌ఖాన్, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# 2023-24వార్షిక ప్రణాళిక విడుదల

## అర్హులందరికి రుణాలు అందించాలి.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలోని అర్హులందరికి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులందరికి పంట రుణాలు, సూక్ష్మరుణాలు, గృహరుణాలు విద్యారుణాలు తదితర వ్యవసాయ సంబంధిత అన్నిరుణాలు మంజూరు చేయాలన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో (2838.97)కోట్ల రుణ ప్రణాళిక కు గాను 2807.10కోట్ల వివిధ రుణాలు మంజూరు చేసి 98శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. 2023-24వార్షిక రుణ ప్రణాళిక కింద ఆవిష్కరించడం జరిగిందని అందులో వ్యవసాయ వ్యవసాయేతర విద్యా గృహ సూక్ష్మ చిన్నతరహా మధ్యతరహా పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ ఏడాది వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం 3102.75కోట్లు కాగా అందులో పంట రుణాలు 1592.57 కోట్లు, టర్మ్ రుణాలు 531.72కోట్లు, వ్యవసాయ మౌళిక సదుపాయాలకు 116.32 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు 410.71కోట్లు, ఎంఎస్ఎం కింద 297.09కోట్లు, ఇతర ప్రాధాన్యత రుణాలకు 94.49కోట్లు నాన్ ప్రీఆర్టీ సెక్టార్స్ 59.85కోట్లు కేటాయించామన్నారు. ఈసంవత్సరం కేటాయించిన రుణ ప్రణాళికను 100శాతం లక్ష్యం సాధించాలని బ్యాంకర్లకు, అధికారులకు సూచించారు. జిల్లాలో స్వయం సహాయక బృందాలకు నాబార్డు రూరల్ మార్ట్ పథకం కింద రఘునాథపల్లి, పాలకుర్తి మండలాలు ఎంపికయ్యాయన్నారు. ఆ బృందాలకు మండలానికి 6.30లక్షల చొప్పున(13లక్షలు) మంజూరు చేయడం జరిగిందన్నారు. తద్వారా మహిళా స్వయం సహాయక బృందాలు మరింత ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు. సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం తేజ్‌దీప్త్ బెహరా, నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, డిస్ట్రిక్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీధర్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంక్ కంట్రోలర్స్ పాల్గొన్నారు.



# హంతకులను కాపాడే ప్రయత్నం మానుకోవాలి



బచ్చన్నపేట, ప్రభాతవార్త : రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను హత్య చేయించిన పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు గట్టు మల్లేశంను కాపాడే ప్రయత్నాన్ని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మానుకోవాలని రామకృష్ణయ్య కుమారుడు అశోక్ హితవుపలికారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి హత్యకుగురైతే ఫోన్‌లో పరామర్శించిన పొన్నాల మీ ఇంటికి వస్తా అన్నాడుకానీ ఇంతవరకు వచ్చి కనీసం పరామర్శించలేదన్నారు. గ్రామసర్పంచ్ భర్త గట్టు మల్లేశం ప్రధాన నిందితుడు కావడంతో ఆయనను రిమాండ్‌కు పంపారని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి తప్పుడు సమాచారంతో పొన్నాల లక్ష్మయ్య హంతకుడు అయిన మల్లేశంను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని అవి ఇప్పటికైనా మానుకోవాలన్నారు. అదేవిధంగా తమ కుటుంబానికి సహాయం చేయాలని ఆయన కోరారు.

### రామకృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరి రిమాండ్..:

మండలంలోని పోచన్నపేటకు చెందిన రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన బచ్చన్నపేటలో నర్మెట సీఐ నాగబాబుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రామకృష్ణయ్యను చంపడానికి వేసిన పథకంలో కుట్ర పన్ని హత్యకు సహకారం అందించిన గోపాల్‌నగర్‌కు చెందిన పస్తం ధర్మయ్య, పస్తం జగన్నాథంలను సోమవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించినట్లు వెల్లడించారు. ఈ కేసులో మరింత విచారణ జరుపుతున్నామని, నిందితులు ఎంతటి వారైనా చట్టానికి సమానమేనని తెలిపారు.

# మోడి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ప్రభాతవార్త- హన్మకొండ: హనుమకొండలో భారత ప్రధాని నరేంద్రమోదీ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎస్‌పీజీ, డీఐజీ నవనీత్ కుమార్‌మెహతా అధికారులను ఆదేశించారు. ఈ నెల 8న ప్రధాని పర్యటనకు పురస్కరించుకొని మంగళవారం ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్ నందు ఆయన సీపీ ఏవీ రంగనాథ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఇతర ఉన్నత అధికారులతో బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పెద్ద ఎత్తున జనం వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఉండాలన్నారు. అలాగే భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలిచ్చారు. కాన్వాయ్‌కి రూట్ మ్యాప్‌ను పరిశీలించి ప్రజల రాకపోకలు సాగించే మార్గాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. పలబ్లిక్ కూర్చొనేందుకు చేస్తున్న ఏర్పాట్లను పక్కాడా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషా, డీఆర్వో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాము, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి


## కలెక్టర్ సిక్తాపట్నాయక్



ప్రభాతవార్త- హన్మకొండ: ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపిడివోలు, ఎంఆర్వోలు పంచాయతీరాజ్, ఈఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిఎస్‌శాంతికుమారి సూచించిన విధంగా ఐటీడీఏ ద్వారా పోడు భూముల పట్టా పంపిణి కార్యక్రమాన్ని సత్వరం పూర్తి చేయాలని జిల్లాలో ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని దారిలో నూతన పట్టాదారుల బ్యాంకు వివరాలు సేకరించి అప్డేట్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి నెల లక్ష్యాలను నిర్ధేశించుకొని సాధించాలని, ప్రభుత్వం గుర్తించిన భూమి పట్టాలను అర్హులైన ఎంపిక చేసి పంపిణి చేయాలని తెలంగాణకు హరితహారంలో భాగంగా గ్రామాల వారిగా మొక్కలు నాటేందుకు అవసరమైన మేరా ఉపాధి హామీ పథకం కింద ఫిట్టింగ్ పనులు పూర్తి చేఆయలని మొక్కలు సంరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అరుణకుమారి, హనుమకొండ జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపిడివోలు, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## అధికారులతో తూర్పు ఎమ్మెల్యే సమీక్షా సమావేశం.. పాల్గొన్న నగర మేయర్, జిల్లా కలెక్టర్, కుడా చైర్మన్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో మంగళవారం హన్మకొండలోని కూడా కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు మొదలైన ఈ సమీక్షా సమావేశం 6గంటల పాటు సుదీర్ఘంగా కొనసాగింది. ఆయా శాఖల అధికారుల పనుల పురోగతి గుర్తించి ఎమ్మెల్యే నన్నపునేని ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషా, డిప్యూటి మేయర్ రిజ్వానషమీమ్, మసూద్, నియోజకవర్గ కార్పొరేటర్లు ఆర్‌అండ్‌బి, రెవిన్యూ, విత్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసి, బీసీ వెల్లర్, డీంఎడబ్ల్యూ ఏంవో అధికారులతో నియెఓజకవర్గంలో పనుల పురోగతిపై కులంకుషంగా ఎమ్మెల్యే నరేందర్ చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు పూర్తి కావస్తున్నాయని మరికొన్నిటంటిని యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని సూచించారు. నూతనంగా నిర్మించనున్న బస్టేషన్ పనులను వేగవంతం చేయాలని అలాగే నూతనంగా నిర్మించనున్న కలెక్టరేట్ భవన సమీపంలో డ్రైనేజి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఉర్సుగుట్ట నుండి భద్రకాళి బండ్ వరకు వదర కాలువలు త్వరగా పూర్తి చేయాలని అంతే కాకుండా బీసీ కార్పొరేషన్ లోన్ కోసం అప్లై చేసుకున్న వారికి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని గృహలక్ష్మి పథకం ఆన్లైన్ ద్వారా స్వీకరించి అప్లై చేసుకోవడానికి ఏమేమీ అవసరం అనేది ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా గృహలోక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేదలకు అప్లై చేయడానికి ప్రాసెస్ తెలియని వారికి ఎవరైనా ఉంటే కార్పొరేటర్లు ముందు ఉండి అప్లై చేయించాలని ఫైనాన్స్ 57-65 సంవత్సరాల వయసువారు అప్లై చేసుకోవాల్సిన సైటులో 65 సంవత్సరాలలో చేసుకోవడం వల్ల నియోజకవర్గంలో దాదాపు 5వేల పెన్షన్ ఆగిపోయాయని నగర కమీషనర్, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఈ నివేదిక తీసుకొని పరిష్కరించాలని ఆయన కోరారు. సందర్భాల్లో పెన్షన్స్‌లో చిన్న చిన్న కారణాలతో రావాల్సిన పెన్షన్ ఆగిపోయాయని వాటిని వెంటనే సరిదిద్దుకోవాలని డివిజన్ల వారికి అర్హత కలిగిన పెన్షన్ దారులు కొన్ని కారణాల వల్ల ఆగిపోయిన నెన్షన్స్ పూర్తి నివేదిక అందించాలని అంతేకాకుండా అప్రూవల్ అయిన పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో రోడ్డు వెడల్పు జంక్షన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనిడ ఇవిజన్లలో పలు కాలనీలలో వాటర్ సప్లై లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అధికారులు పరిశీలించి పరిష్కార మార్గం చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. తూర్పు నియోజకవర్గంలోని 24వ డివిజన్లలో వాటర్ సప్లై, విద్యుత్ శానిటేషన్ సమస్యలను కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను పరిష్కరించాలని శంకుస్థాపన జరిగిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేసి రోడ్డు నిర్మాణం జరుగుతున్న చోట్లలో పైప్‌లైన్ పనులను కొందారు అధికారులు విస్మరిస్తున్నారని విధుల్లో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని డివిజన్లలో విద్యుత్‌కు సంబంధించిన స్థంబాలు, వైర్లు, ఇతర అంశాలను అధికారులు వెంటనే ఆయా ప్రాంతాల్లో పరిశీలించి వెంటనే పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలోని అధికారులకు వచ్చిన ఫిర్యాదుపైన వెంటనే స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు కార్పొరేటర్లు అందరితో కలిసి సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న పలువురు అధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, బల్దియా అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.